తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
మంగళవారం
6 అక్టోబర్ 2026
పేజీలు - 12



## కష్టపడితే విజయం ఖాయం

- బంగారు భవిష్యత్తు కోసం అభ్యర్థులు నిత్యం శ్రమించాలి
- జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్

**ములుగు ప్రతినిధి, అక్టోబర్ 5 (జనం సాక్షి):** ములుగు జిల్లాలో మంత్రి సీతక్క మరియు జిల్లా కలెక్టర్ హేమంత్ బోర్ఖడే ల సహకారంతో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ తరగతుల కేంద్రాన్ని ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శిక్షణ అభ్యర్థులతో మాట్లాడుతూ శిక్షణ తరగతులు జరుగుతున్న తీరును, అదేవిధంగా శిక్షణ ఏర్పాట్లలో ఏవైనా లోటుపాట్లు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ములుగు జిల్లా పూర్తిగా గ్రామీణ ప్రాంతమని, ఈ జిల్లాలోని పేద అభ్యర్థులు పట్టణ ప్రాంతంలో శిక్షణ కోసం వెళ్లడం ఎంతో ఖర్చుతో కూడుకున్నదని అందువలన ఈ జిల్లా అభ్యర్థులు ఉద్యోగాల కోసం ఇబ్బందులు పడకూడదన్న సదుద్దేశంతో మంత్రి సీతక్క, ములుగు జిల్లా కలెక్టర్ లతో సమన్వయం చేసుకుంటూ జిల్లా పోలీస్ శాఖ భోజన వసతులతో కూడిన ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నదని, కావున జిల్లాలోని అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. శిక్షణ అభ్యర్థులు తమ బంగారు భవిష్యత్తు కోసం ఇప్పుడు కష్టపడితే తప్పక వారి కల సాకారం అవుతుందని తెలియజేశారు. అదేవిధంగా ఈ శిక్షణ తరగతులు కేవలం ప్రిలిమ్స్ పరీక్ష వరకే కాకుండా మెయిన్స్ పరీక్షలు నిర్వహించే వరకు నిర్వహిస్తామని అభ్యర్థులకు చివరి వరకు తోడుగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ జిల్లా నిరుద్యోగ అభ్యర్థులు కచ్చితంగా కష్టపడి జాబ్ సాధించాలని మిగతా 9లో..

## ప్రతి దరఖాస్తును పరిశీలించి గడువులోగా పరిష్కరించాలి

- ప్రజావాణి దరఖాస్తులపై నిర్లక్ష్యం తగదు
- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

**ములుగు ప్రతినిధి,అక్టోబర్ 05(జనం సాక్షి):** ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. దరఖాస్తుల పరిష్కారంలో ఏ దశలోనూ నిర్లక్ష్యం వహించవద్దని, తీసుకున్న చర్యలు,అర్జీల పరిష్కార స్థితిని ఉన్నతాధికారులకు వెంటనే తెలియజేయాలని స్పష్టం చేశారు. సోమవారం నూతన సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సి హెచ్. మహేందర్,సంపత్ రావులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులను స్వయంగా స్వీకరించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులకు దరఖాస్తులను



అందజేసి, పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. మిగతా 9లో..

## మంగళారిపేట పాఠశాల బాలికల కిడ్నప్ మిస్టరీ!

**ఖానాపురం, అక్టోబర్ 5 (జనం సాక్షి):** ఖానాపురం మండలం మంగళవారిపేట ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఇద్దరు గిరిజన బాలికలు వారం రోజుల క్రితం పాఠశాల నుండి వెళ్లి పోవడంతో బాలికల జాడ తెలియక ఖానాపురం పోలీసులు విచారణ చేపట్టినట్లు తెలిసింది. మంగళారపేట ప్రభుత్వ పాఠశాలలో బాలికలు విద్యనభిసిస్తుండగా ఇరువురు పాఠశాల నుండి వెళ్లి సమాచారం లేకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాలికలను కిడ్నాప్ చేసిన వ్యక్తులు భయభ్రాంతులకు గురి చేయడంతో తీవ్ర మనోవేదనతో బాలికలు క్రిమిసంహారక మందు తాగి ప్రస్తుతం ఆసుపత్రిలో చావుబతుకుల మధ్య పోరాడుతు న్నట్లు తెలిసింది. పాఠశాలలో బాలికల పట్ల నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకో వాలని పలువరు డిమాండ్ చేస్తున్నారు. పాఠశాల యజమాన్యం సరియైన చర్యలు చేపట్టకపోవడంతో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని, కిడ్నాప్ కు పాల్పడిన వారిని చట్ట ప్రకారం చర్యలు చేపట్టి బాధిత బాలికలకు మెరుగైన వైద్యం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. ఈ సంఘటనపై స్థానిక పోలీసులు కేసు మిస్టరీ చేదించేందుకు పోలీసులు విచారణ జరుపుతున్నట్లు తెలిసింది.

## గ్యాస్ కంపెనీ నుంచి దుర్వాసన

- సూరారం గ్రామస్థులకు శ్వాస కోస వ్యాధుల నిర్ధారణ..
- మూసివేయాలని ఎంపిడిఓ కు వినతి పత్రం అందించిన గ్రామస్తులు

**ఎల్కతుర్తి (జనంసాక్షి) :** ఎల్కతుర్తి మండలం లోని సూరారం హైవే రోడ్డుకు ఆనూకోని ఉన్న రిలయన్స్ బయోగ్యాస్ ప్యాక్టరీ ద్వారా రాత్రి . మధ్యానం ఉదయం ప్యాక్టరీల నుండి వచ్చే దుర్వాసన గ్రామాలలో నివచించే ప్రజలకు ప్రమాదంగా మారిందని గ్రామస్తులు మీడియాతో అన్నారు సోమవారం రోజున స్థానిక ఎంపీడీవో. ఎన్. విజయకుమార్ కు గ్రీవెన్స్ లో రిలయన్స్ ఫ్యాక్టరీని గోబర్ గ్యాస్ కంపెనీని మూసి వెయ్యాలని గ్రామాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని. 100 మంది గ్రామస్తుల తో పాటు గ్రామ సర్పంచు ఆధ్వర్యములో డిమాండ్ తో కూడిన పత్రాలను గ్రామస్తులు అధికారులకు పత్రం అందించారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ మాజీ సర్పంచ్ సామామూర్తి గౌడ్ మాట్లాడుతూ. నేషనల్ హైవే రోడ్డు పక్కన ఉన్న రిలయన్స్ బయోగ్యాస్ ద్వారా వచ్చే కార్బన్ డై ఆక్సైడ్ లాంటి వాయువు రాత్రి పూట కలుషిత మై వాతావరణంలో కలిసి ఘోరమైన దుర్వాసనతో భరించలేక పోతున్నామని ఆ గాలిని పీల్చడం వల్ల ఊపిరితిత్తుల వ్యాధులు వచ్చాయని కొంతమందికి నిర్ధారణ అయిందని మరి కొంతమందికి శ్వాస కోసం వ్యాధులు వచ్చినా యని ఈ సందర్భంగా అన్నారు అదేవిధంగా నివాస ప్రాంతాలకు దగ్గరగా ఉండటం వల్ల కొన్ని రకాల ప్రమాదాలు సమస్యలు వచ్చే అవకాశం ఉందనీ అన్నారు.



భద్రతా పరమైన ప్రమాదాలు, ఆరోగ్య సమస్యలు, గ్యాస్ లీకేజీ సిలిండర్ల నుండి నిరంతరం స్వల్పంగా నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ఊపిరితిత్తుల గ్యాస్ ఎక్కువగా పీల్చడం వల్ల దీర్ఘకాలంలో శ్వాసకోస సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందనీ. ఈ సందర్భంగా అన్నారు వాటితో పాటు శబ్ద కాలుష్యం పెరగడం జరుగుతుందని, జనావాసాలకు దూరంగా ఉండి కాలుష్య నియంత్రణ కు ఏర్పాటు చెయ్యాలని గ్రామస్తులు ఎంపీడోకు వినతి అందించారు. రాత్రి వేళల్లో గోబర్ గ్యాస్‌లో మీథేన్‌తో పాటు కార్బన్ డయాక్సైడ్, హైడ్రోజన్ సల్ఫైడ్ వాయువులు లీకై ప్లాంట్ చుట్టుపక్కగ్రామాలకు అనగా వల్భాపూర్. సూరారం .వీరనారాయణ పూర్ .ఎల్క తుర్తి గ్రామాలకు లీకైన వాసన వస్తూ జనాలు భరించలేక పోతున్నామని వారు ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచు భాష బోయినని. నిల టి అర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్. మాజీ సర్పంచు సాంబమూర్తి గౌడ్ మహేందర్ ప్రహ్లాదరావు నాయకులు హింగే .భాస్కర్ రవీందర్ వేణు మరియు వార్డు సభ్యులు గ్రామ యువకుల ఆధ్వర్యములో ఎంపీడీవో కు వినతి పత్రం అందించారు...




## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న నరసింహచారి

**మంగపేట, అక్టోబర్ 05(జనంసాక్షి ) :** హైదరాబాద్‌లోని సారస్వత పరిషత్ వేదికగా జరిగిన తెలుగు విద్యా సదస్సును తెలంగాణ రాష్ట్ర భాషోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించగా ములుగు జిల్లా మంగపేట మండలం తిమ్మంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు భాషోపాధ్యాయులు సేనాపతి వేంకట్రాం నర్సింహాచారికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఈ అవార్డును ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ జి. రమేష్ చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను ఘన సన్మానం చేశారు. అనంతరం ఆయన తెలుగు భాషా సేవకు అందించిన నిస్వార్థ సేవలను ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయునికి అవార్డు లభించడం పట్ల జిల్లా అధ్యక్షులు కొండ్లె కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి గుండారపు శ్రీనివాస్, రాష్ట్ర బాధ్యులు హమీద్, గౌరవాధ్యక్షులు సముద్రాల శ్రీనివాస్, సంధ్యారాణి తెలుగు భాషా వేదిక మిత్రబృందం హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన ఎంపీవో శ్రీధర్‌కు సన్మానం



గీసుకొండ మండలం, అక్టోబర్ 5, (జనం సాక్షి).గీసుగొండ: మండల నూతన ఎం.పి.వో.గా బాధ్యతలు స్వీకరించిన, శ్రీధర్‌ను, కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాడి శివ, గ్రామ సర్పంచ్ గాలి యాకయ్య, కొనయిమాకుల సర్పంచ్ వజ్ర రాజు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జూల రమేష్, నాకినబోయిన నాగరాజు, సపిత రఘు, వేల్పుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## దండు సోమయ్య కుటుంబానికి అండగా ఉంటాం

### పల్లా సుందర్ రాంరెడ్డి



దేవరుప్పుల , అక్టోబర్ 05 (జనం సాక్షి)ధర్మపురం గ్రామపంచాయతీ సిబ్బంది దండు సోమయ్య కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి సోమవారం పరామర్శించి, సోమయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అనంతోజు కృష్ణమూర్తి, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు రాజు, గ్రామ బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

### నాయబ్ తాసిల్దార్



మహదేవపూర్:అక్టోబర్ 5 (జనంసాక్షి): కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఉపాధ్యాయురాల విధుల హాజరు రిజిస్టర్ ను మరియు స్టాక్ రూమును విద్యార్థుల తరగతి గదులను సోమవారం నాయబ్ తాసిల్దార్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహి ంచారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయు రాలు విధుల్లో నిర్లక్ష్యము చెయ్యకుండా ప్రతి విద్యార్థిని చదువులో మెరుగైన ప్రతిభను కనబరిచేల ఉపాధ్యాయురాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పాఠశాలలో ని వంట సామాగ్రి నిల్వగదిని పరిశీలించి కూరగాయలు, పప్పు, దినుసుల నాణ్యతను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని నాయబ్ తాసిల్దార్ యూసుఫ్. కస్తూరిబా గాంధీ పాఠశాల మహదేవపూర్ హెచ్ఎం ను ఆదేశించారు.

## మున్సిపాలిటీలో కాకా జయంతి వేడుకలు



రామకృష్ణాపూర్, ఆక్టో బర్ 05 (జనంసాక్షి) :మాజీ కేంద్రమంత్రి స్వర్గీయ కాకా వెంకట స్వామి 97వ జయంతి వేడుకలను మున్సి పాలిటీ కార్యాలయం లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గొడిసెల సంధ్యారాణి-రాజారమేష్, కమిషనర్ మురళీకృష్ణ కాకా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం, సింగరేణి కార్మికుల సంక్షేమానికి ఆయన చేసిన పోరాటాలు నేటి తరం ప్రజాప్రతినిధులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిలిచిన నిరంతర అక్రిడేషన్‌ల ప్రక్రియ

### మూడో విడతపై అధికారుల కాలయాపన,అర్హుల ఆవేదన

ఖానాపూర్ అక్టోబర్ 05 (జనం సాక్షి)కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డుల జారీని ఒక 'నిరంతర ప్రక్రియ'గా కొనసాగిస్తామని హామీ ఇచ్చి, దరఖాస్తుల స్వీకరణ చేపట్టింది. ప్రభుత్వం ఇచ్చిన పిలుపుతో మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో వివిధ ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులు తమ పత్రాలు, సంస్థాగత అనుమతి లేఖలను ఆన్‌లైన్‌లో పొందుపరిచారు. అయితే, ఈ ప్రక్రియ ప్రస్తుతం మందగించి జర్నలిస్టుల్లో తీవ్ర నిరాశను నింపుతోంది. జిల్లా స్థాయిలో ప్రత్యేక అక్రిడేషన్ కమిటీలను ఏర్పాటు చేసి, మొదటి, రెండవ విడతల్లో కొంతమందికి అక్రిడేషన్ కార్డులను మంజూరు చేశారు. మొదటి రెండు విడతల ప్రక్రియ పూర్తయిన తర్వాత, మూడో విడత అక్రిడేషన్ ల జాబితాను త్వరలోనే విడుదల చేస్తారని జర్నలిస్టులు ఆశగా ఎదురుచూస్తున్నారు. కానీ, రోజులు గడుస్తున్నా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారులు గానీ, ప్రభుత్వం గానీ ఎలాంటి పురోగతి చూపకపోవడం గమనార్హం.క్షేత్రస్థాయిలో వార్తలు సేకరిస్తూ ప్రజా సమస్యలపై పోరాడుతున్న అర్హులైన ప్రతి జర్నలిస్టుకూ తక్షణమే మూడో విడత కింద అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయాలని, లోపభూయిష్టమైన పరిశీలనను సరిదిద్ది పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాలని అక్రిడేషన్ కార్డులు రాని జర్నలిస్టులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.




# సింగరేణి లాభాల్లో 36 శాతం బోనస్ ఇవ్వాలి

### : తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం డిమాండ్



తాండూర్, అక్టోబర్ 05(జనం సాక్షి )గత ఆర్థిక సంవత్సరం (2025-26) కి సంబంధించి సింగరేణి సంస్థకు వచ్చిన వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించాలని, ఎలాంటి మినహాయింపులు లేకుండా ఆ లాభాల్లో 36 శాతం వాటాను కార్మికులకు బోనస్‌గా కేటాయించాలని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం డిమాండ్ చేసింది.తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడి ఆదేశాలు, బెల్లంపల్లి వైస్ ప్రెసిడెంట్ సూచనల మేరకు.. బెల్లంపల్లి ఏరియా వర్క్‌షాప్ ఇన్‌ఛార్జ్ నరేష్ సంఘం నాయకులు సోమవారం ఒక మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ, రాత్రింబవళ్లు కష్టపడి సంస్థ లాభాల్లో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులకు న్యాయంగా దక్కాల్సిన 36 శాతం లాభాల వాటాను వెంటనే చెల్లించేలా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏరియా వర్క్‌షాప్ పిట్ సెక్రటరీ గాజవెని శ్రీనివాస్, సెంట్రల్ కమిటీ సభ్యులు ధారవత్ మంగీలాల్, ఏరియా జాయింట్ సెక్రటరీ జి. వెంకట్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ ఎస్. సురేష్ పాల్గొన్నారు. అలాగే సంఘం నాయకులు గణపతి, వైకుంఠం, ఎస్. వెంకటేశ్వర్లు, కనకయ్య, వెంకటస్వామి, అంజయ్య, చంద్రయ్యలతో పాటు పెద్ద సంఖ్యలో మహిళా కార్మికులు, వర్క్‌షాప్ కార్మికులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కాకా వెంకటస్వామి



రామకృష్ణాపూర్,అక్టోబర్ 05(జనంసాక్షి): బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన మహనీయుడు కాకా వెంకటస్వామి అని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఒడ్నాల శ్రీనివాస్, డిసిసి అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి కొనియాడారు. గడ్డం వెంకటస్వామి 97వ జయంతి సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి పార్లమెంట్ లో ఆయన చేసిన పోరాటాన్ని గుర్తు చేశారు. పేదలకు ఇళ్ల స్థలాలను ఇప్పించడంతో పక్కా ఇళ్లను నిర్మించిన ఘనుడు కాకా వెంకస్వామి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా విద్యారంగంలో సేవలు అందించారని, ప్రస్తుతం ఆయన వారసులుగా మంత్రి వివేక్, ఎమ్మెల్యే వినోద్, ఎంపీ వంశీకృష్ణలు విశాఖ చారిటబుల్ ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయం అన్నారు. అనంతరం భగత్ సింగ్ నగర్ లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వాటర్ బాటిల్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కూతురు ప్రభాకర్, బీమా మల్లేష్, గుర్రం శ్రీనివాస్, పల్లె శ్రీదేవి, దాముఖ శిరీష, మంతెన మల్లమ్మ, సీనియర్ నాయకులు పల్లె రాజు, అబ్దుల్ అజీజ్,పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావంపై ఆయిల్‌పామ్ రైతులకు అవగాహన




చెన్నారావుపేట, అక్టోబర్ 5 ( జనం సాక్షి ): మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్‌పామ్ పంటపై ఎల్‌నినో ప్రభావం--నివారణ చర్యలు అనే అంశంపై శిక్షణ--అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి సుమారు 60 మంది ఆయిల్‌పామ్ రైతులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఉద్యాన శాఖ హెడ్ ఓ రాకేష్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు పెరగడం, వర్షపాతం మరియు తేమలో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున ఆయిల్‌పామ్ తోటల్లో ముందస్తు యాజమాన్య చర్యలు చేపట్టాలని సూచించారు. తోటల్లో తగినంత తేమ ఉండేలా నీటి యాజమాన్యం పాటించడం, పోషకాల సమతుల్య వినియోగం, కలుపు నివారణ, తెగుళ్ల మరియు కీటకాలను ప్రారంభ దశలోనే గుర్తించి నియంత్రించడం ద్వారా పంటపై ప్రతికూల ప్రభావాన్ని తగ్గించవచ్చని తెలిపారు.చెన్నారావుపేట వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు శాస్త్రీయ పద్ధతులను పాటించాలని, ఆయిల్‌పామ్‌లో ఉత్తమ యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు సాధించవచ్చని ఉద్యాన శాఖ అధికారి తరుణ్ సూచించారు.అలాగే ఆయిల్‌పామ్ సాగుకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ రాయితీలు, ప్రోత్సాహకాలు మరియు సాంకేతిక సహాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎల్‌నినో పరిస్థితుల్లో పంటను నిరంతరం పరిశీలిస్తూ అవసరమైన యాజమాన్య చర్యలను సకాలంలో చేపట్టాలని రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ వినోద్ కుమార్, ఆయిల్ పామ్ రైతులు పాల్గొన్నారు.

# వరంగల్ కలెక్టరేట్ వద్ద రైతు ఆత్మహత్యాయత్నం

**వరంగల్ బ్యూరో, అక్టోబర్ 05 (జనం సాక్షి):**వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం పొనకల్ గ్రామానికి చెందిన గట్ల సురేందర్ అనే రైతు సోమవారం వరంగల్ కలెక్టరేట్ గ్రీవెన్స్ వద్ద పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. గ్రామ పెద్ద మనుషులు అందరూ ఒకటై వారసత్వంగా వచ్చిన తన భూమి విషయంలో అన్యాయం చేశారని ఆవేదన చెందుతూ తనకు న్యాయం చేయాలని కోరుతూ ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం సంచలనం రేపింది. అయితే అతన్ని అక్కడున్నవారు అడ్డుకోవడం జరిగింది. గతంలో ఒక చేతిలో పోలీసుల అవినీతి నశించాలి.. గ్రామ పెద్దలను చెప్పుతో కొట్టాలి అనే ప్లకార్డు, మరో చేతిలో భద్రకాళి అమ్మవారి చిత్రపటాన్ని పట్టుకొని నిరసన తెలిపాడు. హనుమకొండ అంబేద్కర్ విగ్రహం వద్ద పొర్లు దండాలు పెట్టాడు. అనంతరం ఆయనను పోలీసులు వరంగల్ కలెక్టరేట్ కు తీసుకెళ్లారు. ప్రజావాణిలో వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్యశారదకు వినతిపత్రం సమర్పించారు. ఆయన సమస్యను తెలుసుకున్న కలెక్టర్ సంబంధిత రెవెన్యూ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. కాగా ప్లకార్డుతో పొర్లు దండాలు పెట్టడం, నడుచుకుంటూ వెళ్లి నిరసన తెలపడం చర్చనీయాంశం అయింది. కాగా ఇదే రైతు గతంలోనూ పలుమార్లు నిరసనలు తెలపడం, ఇంతవరకూ ఆయన సమస్య పరిష్కారం కాకపోవడం గమనార్హం. అంతేకాకుండా గట్ల సురేందర్ తనకు భూకబ్జాదారులతో ప్రాణ భయం ఉన్నదని గతంలో వాపోయాడు. తన తల్లి గట్ల లక్ష్మి పేరుమీద ఉన్న పట్టా భూమి ఎవరు



అమ్మకూడదు అని గతంలో కోర్టు ఆర్డర్ తెచ్చినట్లు తెలిపాడు. తన సోదరుడు, గ్రామంలోని కొంతమంది వ్యక్తులు పట్టా ఉన్నదని చెప్పి ఓ వ్యక్తికి భూమిని అమ్మారని పేర్కొన్నారు. తన తల్లిపేరుపై ఉన్న భూమి కోర్టులో ఉన్నదని, ఎవరు కాస్తు చేయకూడదని నోటీసులు పంపించానని చెప్పారు. గట్ల రాజు వద్ద భూమిని కొన్నామని అట్టి భూమి వద్దకు వస్తే నన్ను చంపుతామని సదరు వ్యక్తులు బెదిరిస్తున్నారని ఆరోపించారు. గతంలో సీపీ రంగనాథ్ తనను, సాక్షులను పోలీస్ కమిషనరేట్ కు పిలిపించారని చెప్పారు. కొన్నిరోజుల వ్యవధిలోనే ఆయన ట్రాన్స్ఫర్ అయ్యారన్నారు. తన భూమిని తనకు వచ్చేలా న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తాజాగా కలెక్టరేట్ వద్ద ఈ సంఘటన చోటు చేసుకోవడం చర్చనీయాంశం అయింది.

## సమస్య ఏదైనా పరిష్కారం ఉంటుంది..తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ బ్యూరో, అక్టోబర్ 05 (జనం సాక్షి)**ప్రజావాణి కార్యక్రమంలో పిటిషన్ సమర్పించిన దుగ్గొండి మండలం పోనకల్ గ్రామానికి చెందిన గట్ల సురేందర్, తండ్రి మంకయ్య, సోమవారం ఆవేదనతో పెట్రోల్ పోసుకున్న ఘటన చోటుచేసుకుంది. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పిటిషనర్‌తో మాట్లాడి వివరాలను తెలుసుకుని, ఆయన నుంచి స్వయంగా వాగ్మూలాన్ని నమోదు చేయించారు.గట్ల సురేందర్ తన సమస్యకు సంబంధించి 06.07.2026న ప్రజావాణిలో దరఖాస్తు సమర్పించారు. దీనిపై జిల్లా కలెక్టర్ 22.08.2026న జిల్లా కలెక్టరేట్‌లో విచారణ (హియరింగ్) నిర్వహించారు. ఈ విచారణకు పిటిషనర్ తమ్ముడు గట్ల రాజు హాజరయ్యారు.విచారణ సందర్భంగా సంబంధిత అంశంపై నర్సంపేట సివిల్ జడ్జి కోర్టులో కేసు నంబర్ 199/224 పెండింగ్‌లో ఉన్నందున, కోర్టు తీర్పు వెలువడిన అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ విషయాన్ని 30.09.2026న ఎండార్స్‌మెంట్ ద్వారా పిటిషనర్‌కు తెలియజేశారు.అయినప్పటికీ, సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో గట్ల సురేందర్ ఆవేదనకు గురై పెట్రోల్ పోసుకున్నాడు. అనంతరం తన చర్య పట్ల పశ్చాత్తాపం వ్యక్తం చేస్తూ, ఇలాంటి పొరపాటును



ఇకపై పునరావృతం చేయనని, తనను దయతో క్షమించాలని కోరుతూ స్వయంగా వాగ్మూలం రాసి జిల్లా అధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, "సమస్య ఏదైనా పరిష్కారం ఉంటుంది. ఎలాంటి పరిస్థితుల్లోనూ తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దు. సమస్యకు సంబంధించిన అంశం కోర్టు పరిధిలో ఉన్నందున, కోర్టు తీర్పు వెలువడే వరకు సంయమనం పాటించాలి" అని సూచించారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ యంత్రాంగాన్ని ఆశ్రయించాలని, ఆవేశంలో ఎలాంటి ప్రమాదకర నిర్ణయాలు తీసుకోవద్దని కలెక్టర్ సూచించారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణ యాత్ర పాల్గొన్న పరకాల కాంగ్రెస్ ముఖ్య నాయకులు

**పరకాల, అక్టోబర్ 5, (జనం సాక్షి):**సమగ్ర ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుకోవడమే ధ్యేయంగా,ఏఐసిసి మరియు టిపిసిసి పిలుపుమేరకు కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం సోమవారం ఉదయం ఘనంగా నిర్వహించబడింది. హనుమకొండ జిల్లా డీసీసీ ఆధ్వర్యంలో ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు సంయుక్తంగా చేపట్టిన .ఈ నిరసన ప్రదర్శనలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి చురుగ్గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కేంద్రంలోని వ్యవస్థల దుర్వినియోగానికి వ్యతిరేకంగా మరియు ప్రజాస్వామ్య విలువలను కాపాడటానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఒంటేరు శ్రావణ్ కుమార్, పరకాల మరియు ఆత్మకూర్



మండలాల పార్టీ అధ్యక్షులు కొలపాక చందు, రేవూరి జలంధర్ రెడ్డి, పరకాల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఏకు దివ్య విద్యాసాగర్, కౌన్సిలర్ బొచ్చు సుభద్ర సాల్మన్, డిసిసి కార్యదర్శి జాఫర్ రిజ్వీ, చందుపట్ల రాఘవరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఆయిలిపెల్లి స్వామి, దొమ్మటి బాబురావు, షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## వీఓఏపై దాడికి నిరసనగా సమ్మె

**నెన్నెల, అక్టోబర్ 5 (జనం సాక్షి)** నెన్నెల, నల్గొండ జిల్లా చింతపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో గ్రామసభ సందర్భంగా వీఓఏ గనిపల్లి మాధవిపై మాజీ సర్పంచ్ కొప్పుల అమర్నాథ్ దాడి చేసి దుర్భాషలాడిన ఘటనను నిరసిస్తూ నెన్నెల మండల వీఓఏలు ఆందోళన చేపట్టారు. బాధ్యుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంచిర్యాల జిల్లా జేఏసీ పిలుపు మేరకు నెన్నెల మండల సమైక్య అధ్యక్షురాలు, ఏపీఎంకు నిరసన సమ్మె లేఖను అందజేశారు. వీఓఏలపై దాడులను అరికట్టి వారికి రక్షణ కల్పించాలని వారు కోరారు. కార్యక్రమంలో వీఓఏ మండల అధ్యక్షుడు తైదాల సమ్మయ్యతో పాటు మల్లేష్, శంకర్, మల్లేశ్వరి, భాగ్యలక్ష్మి, సౌజన్య,



రవి, శైలజ, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాస వారోత్సవాలు

**కాళేశ్వరం , అక్టోబర్ 5 , ( జనం సాక్షి):**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాస వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ సరిత పాల్గొన్నారు.



ఈ సందర్భంగా చిన్నారులు, గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించారు.అనంతరం అంగన్వాడీ కేంద్రం నుంచి ర్యాలీ నిర్వహించి పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రతపై తల్లిదండ్రులకు, చిన్నారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శ్రీకళ, గ్రామ కార్యదర్శి స్వాతి, చిన్నారులు, వారి తల్లిదండ్రులు, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రధాన అధికారి రాజీనామా చేయాలి

### ఓట్ల అక్రమాలకు పాల్పడుతున్నారు

### పరకాల సేవాదళ్ అధ్యక్షులు ఏరుకొండ రవీందర్ గౌడ్



**ఆత్మకూర్, అక్టోబర్ 5 (జనం సాక్షి):** కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని పరకాల నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు ఏరుకొండ రవీందర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఏఐసీసీ పిలుపు మేరకు హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో హనుమకొండ జిల్లా సేవల అధ్యక్షుడు బొచ్చు చందర్ తోపాటు ఆయన పాల్గొని దీక్ష చేపట్టారు. రాజ్యాంగబద్ధమైన ఎన్నికల సంఘాన్ని కేంద్ర ప్రభుత్వం తన గుప్పిట్లోకి తీసుకుని ఓట్ల అక్రమాలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఎన్నికల వ్యవస్థను కాపాడేందుకు ప్రజాస్వామ్యవాదులంతా ఉద్యమించాలని రవీందర్ గౌడ్ పిలుపునిచ్చారు. నిరసన కార్యక్రమంలో అధ్యక్షులు జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లెల్ల కృష్ణమూర్తి, బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పల్లె రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన వర్రే ప్రశాంత్‌కు పల్లా సుందర్ రాంరెడ్డి పరామర్శ

### త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్ష



**దేవరుప్పుల, అక్టోబర్ 05 (జనం సాక్షి):**దేవరుప్పుల మండలం మాధాపురం గ్రామానికి చెందిన వర్రే ప్రశాంత్ ద్విచక్రవాహనం ఢీకొనడంతో ప్రమాదానికి గురై గాయాలపాలయ్యారు. విషయం తెలుసుకున్న జనగామ జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి సోమవారం ప్రశాంత్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. వర్రే ప్రశాంత్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో సాధారణ జీవితం గడపాలని పల్లా సుందర్ రాంరెడ్డి ఆకాంక్షించారు.

## కాకా వెంకటస్వామి 97వ జయంతి

**అక్టోబర్5(జనంసాక్షి)** నెన్నెల: మండల కేంద్రం లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో కాకా వెంకటస్వామి 97వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాకా వెంకటస్వామి ప్రజా సేవకు చేసిన కృషిని నాయకులు, ప్రజాప్రతినిధులు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎం.డి. ఇబ్రహీం, మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సుంకర శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి సురేష్, వార్డు సభ్యురాలు రాధ, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## పోలీస్ స్పోర్ట్స్ మీట్ లో సత్తా చాటిన భూపాలపల్లి మహిళా కానిస్టేబుళ్లు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**హైదరాబాద్ లోని తెలంగాణ పోలీస్ అకాడమీలో సెప్టెంబర్ 27 నుంచి 30 వరకు నిర్వహించిన 5వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ మీట్ లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏఆర్ మహిళా కానిస్టేబుళ్లు సత్తా చాటారు. జిల్లా హెడ్ క్వార్టర్స్ లో విధులు నిర్వహిస్తున్న ఏఆర్ మహిళా కానిస్టేబుల్ అఖిల టేబుల్ టెన్నిస్ డబుల్స్ విభాగంలో రజత పతకం సాధించి జిల్లాకు గుర్తింపు తీసుకొచ్చింది. పతకాలు సాధించిన కానిస్టేబుళ్లు సోమవారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ వారిని అభినందించారు. పోలీసు విధులను సమర్ధవంతంగా నిర్వహిస్తూనే క్రీడల్లో ప్రతిభ కనబర్చడం అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొని ఉన్నత విజయాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, ఆర్ఐ కాశీరాం తదితరులు పాల్గొన్నారు.

## కాకా వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం

### కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**కార్మికులు, పేదల సంక్షేమానికి మాజీ కేంద్ర మంత్రి జి. వెంకటస్వామి చేసిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఐడీఓసీలో యువజన సర్వీసులు, క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కాకా జి. వెంకటస్వామి జయంతి వేడుకల్లో కలెక్టర్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజనీతిజ్ఞుడిగా, ప్రజా నాయకుడిగా వెంకటస్వామి అందించిన సేవలు ఆదర్శనీయమన్నారు. ఉమ్మడి రాష్ట్ర అభివృద్ధికి, ముఖ్యంగా కార్మికులు, పేదల సంక్షేమానికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డీఆర్వో వసంత, ఆర్డీఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, యువజన, క్రీడల శాఖ అధికారి రఘు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు

### కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజల నుండి వచ్చిన మొత్తం 85 దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేశామని, ప్రతి అర్జీని ప్రాధాన్యతగా తీసుకొని పరిష్కరించాలని సూచించారు. పరిష్కారంలో జాప్యం చేయొద్దని, తీసుకున్న చర్యల వివరాలను ప్రజావాణి పోర్టల్ లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డీఆర్వో వసంత, ఆర్డీఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలి

### రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తరించాలి

### జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ములుగు ప్రతినిధి,అక్టోబర్05 (జనం సాక్షి):**-ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ, మానవతా సేవలకు రెడ్ క్రాస్ సంస్థ చిరునామాగా నిలవాలని జిల్లా కలెక్టర్,రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు బోర్ఖడే హేమంత్ సహదేవరావు సూచించారు. సేవాభావంతో ప్రజలకు చేరువై, జిల్లాలో రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తరించాలని అన్నారు.భారతీయ రెడ్ క్రాస్ సొసైటీ ములుగు జిల్లా శాఖకు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు సోమవారం జిల్లా కలెక్టర్‌ను ఆయన కార్యాలయ గదిలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన సేవా కార్యక్రమాలపై వారితో చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మానవతా దృక్పథంతో రెడ్ క్రాస్ కార్యకలాపాలను మరింత క్రియాశీలకంగా నిర్వహించాలని సూచించారు. సహాయం అవసరమైన వారిని గుర్తించి, వారికి సకాలంలో సేవలు అందించేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేస్తూ, స్వచ్ఛంద సేవకులను భాగస్వాములను చేసి సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు.స్వచ్ఛంద రక్తదాన శిబిరాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. రక్తదానం ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించి, యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చేలా ప్రోత్సహించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి సకాలంలో అందేలా సంబంధిత వైద్య సంస్థలతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు.విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే సేవాభావం, సామాజిక బాధ్యతను పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.ఆరోగ్యం,పరిశుభ్రత, ప్రథమ చికిత్సపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులను సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని పేర్కొన్నారు.విపత్తులు, ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు తక్షణ సహాయం అందించేందుకు స్వచ్ఛంద సేవకులను సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ సహాయక కార్యక్రమాల్లో నూతన కమిటీ సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ అల్లం అప్పయ్య, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీనివాస్,కోశాధికారి శిరుప సతీష్ కుమార్,రాష్ట్ర పాలకమండలి సభ్యుడు కొత్తపల్లి ప్రసాదరావు, నూతన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల భద్రతపై అవగాహనకు 'మాట్లాడే బొమ్మ

### మంచి స్పర్శ, చెడు స్పర్శను సులభంగా వివరించే బొమ్మను ఆవిష్కరించిన

### జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ములుగు ప్రతినిధి,అక్టోబర్ 05(జనం సాక్షి):**-చిన్నారులకు మంచి స్పర్శ, చెడు స్పర్శ మధ్య తేడాను సులభంగా వివరించేందుకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం సమకూర్చిన 'మాట్లాడే బొమ్మ'ను జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆవిష్కరించారు.సోమవారం కలెక్టర్ తన కార్యాలయ గదిలో బొమ్మ పనితీరును పరిశీలించారు. బొమ్మ శరీరంలోని నిర్దేశిత భాగాలను తాకినప్పుడు మంచి స్పర్శ, చెడు స్పర్శ గురించి ఎలా వివరిస్తుందో బాలల పరిరక్షణ విభాగం అధికారులు ప్రత్యక్షంగా చూపించారు. చిన్నారులకు అవగాహన కల్పించేందుకు బొమ్మ ఉపయోగకరంగా ఉందని కలెక్టర్ అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులకు తమ భద్రతపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. మాట్లాడే బొమ్మను పాఠశాలల్లో నిర్వహించే అవగాహన కార్యక్రమాల్లో ఉపయోగించాలని సూచించారు.అసౌకర్యం కలిగించే స్పర్శ, వేధింపులు ఎదురైనప్పుడు భయపడకుండా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తెలియజేసేలా చిన్నారుల్లో ధైర్యాన్ని పెంపొందించాలన్నారు.బాల్యవివాహాల నివారణ, బాలల పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు.జిల్లా కలెక్టర్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సూచనలు, జిల్లా న్యాయమూర్తి ఆదేశాల మేరకు మిషన్ వాత్సల్య పథకంలో భాగంగా రెండు మాట్లాడే బొమ్మలను సమకూర్చినట్లు అధికారులు తెలిపారు. వీటిలో ఒకదాన్ని జిల్లా కోర్టుకు అందించనున్నట్లు, మరోదాన్ని బాల రక్ష భవన్‌లో ఉంచనున్నట్లు వివరించారు.జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో పాఠశాలల్లో, ఇతర అవగాహన సదస్సుల్లో ఈ బొమ్మను ఉపయోగించనున్నట్లు అధికారులు తెలిపారు. మంచి స్పర్శ, చెడు స్పర్శతో పాటు లైంగిక వేధింపులు, బాల్యవివాహాల నిర్మూలనపై చిన్నారులకు సులభంగా అర్థమయ్యేలా అవగాహన కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ ప్రేమలత, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఓంకార్, పరిరక్షణ అధికారి హరికృష్ణ,సోషల్ కోఆర్డినేటర్ సుమన్, సీనియర్ అసిస్టెంట్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం సింగరేణి వాస్తవ లాభాలను ప్రకటించాలి

### ఏఐటీయూసీ డిమాండ్



**బెల్లంపల్లి, అక్టోబర్ 5, (జనంసాక్షి)**ప్రభుత్వం సింగరేణి సంస్థకు వచ్చిన వాస్తవ లాభాలను ప్రకటించి, 40 శాతం వాటాను కార్మికులకు అందజేయాలని ఏఐటీయూసీ నాయకులు సోమవారం బెల్లంపల్లి పట్టణం శాంతిఖని గని వద్ద ఫిట్ సెక్రటరీ రత్నం ప్రవీణ్ ఆధ్వర్యంలో గని మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హాకు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేశ్, శాంతిఖని మైన్ ఇంచార్జ్ మంతెన రమేష్ మాట్లాడుతూ ముందుగా కోల్ ఇండియాలోని కార్మికులందరికీ పిఎల్ఆర్ బోనస్ సాధించడంలో పెద్దన్న పాత్ర పోషించిన సంఘం ఏఐటీయూసీ అన్నారు. పిఎల్ఆర్ బోనస్ సాధించడంలో కీలక పాత్ర పోషించిన విటల్ రావు రష్యా పర్యటన సందర్భంగా అక్కడి కార్మికులకు అందుతున్న బోనస్ విధానాన్ని పరిశీలించి, భారతదేశంలోని కార్మికులకు కూడా బోనస్ అందే విధంగా పార్లమెంటులో చట్టం తీసుకురావడానికి కృషి చేశారని తెలిపారు. దాని ఫలితంగా బొగ్గు గని కార్మికులకు సుమారు 1965 సంవత్సరం నుంచి బోనస్ చట్టం అమలులోకి వచ్చిందని, ప్రారంభంలో రూ.300 నుంచి మొదలైన బోనస్ ప్రస్తుతం 2025-26 సంవత్సరానికి రూ.1,10,250/- వరకు కార్మికులకు అందుతున్న విషయాన్ని కార్మికులు గుర్తించాలని అన్నారు. సంస్థకు వచ్చే లాభాలను కార్మికులతో పంచుకోవాలనే డిమాండ్ కూడా ఏఐటీయూసీ నిరంతరం ముందుకు తీసుకువచ్చిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో కెఎల్ మహేంద్ర సంస్థకు నష్టాలు వస్తే కార్మికుల వేతనాల్లో కోత విధిస్తామని ప్రభుత్వం చెప్పడం సరైన విధానం కాదని, సంస్థకు లాభాలు వస్తే ఆ లాభాల్లో కార్మికులకు కూడా వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారని గుర్తు చేశారు. దీనిపై అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగరేణి సంస్థకు లాభాలు వస్తే 10 శాతం లాభాలను కార్మికులకు వాటాగా ఇస్తామని ప్రకటించి, ఇచ్చిన మాటకు కట్టుబడి కార్మికులకు లాభాల వాటా అందించారని అన్నారు. లేనిపక్షంలో ఈ నెల 9న హైదరాబాద్‌లోని జెన్కో హెడ్ ఆఫీస్ ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ముట్టడి నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్మికుల సమస్యల పరిష్కారం, సంస్థ ఆర్థిక పరిరక్షణ, కార్మికుల హక్కుల సాధన కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రత్నం ఇల్లయ్య, మహంకాళి సంతోష్, సారయ్య, రాజయ్య, రామకృష్ణ, రాజ్కుమార్, వెంకటేష్, బుచయ్య, శ్రీకాంత్, రామచందర్, ఎంఎ బాబా, నాగరాజ్, మైన్స్ కమిటీ సభ్యులు, సేఫ్టీ కమిటీ సభ్యులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, టెంపుల్ కమిటీ సభ్యులు, క్యాంటీన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# హనుమకొండలో అంబేద్కర్ సెంటర్ నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ

**పాల్గొన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, సిపిఐ, సిపిఎం నాయకులు, కార్యకర్తలు**

**సీఈసీ జ్ఞానేష్ కుమార్ ను తక్షణమే తొలగించాలని డిమాండ్**



**హనుమకొండ ప్రతినిధి అక్టోబర్ 5 (జనం సాక్షి) :**జాతీయ స్థాయిలో ఇండియా కూటమి ఇచ్చిన పిలుపు మేరకు హనుమకొండ జిల్లా కేంద్రంలో ఇండియా కూటమి పార్టీలు శంఖారావం పూరించాయి. సోమవారం రాజ్యాంగబద్ధమైన ఎన్నికల సంఘాన్ని కేంద్ర ప్రభుత్వం తన గుప్పిట్లోకి తీసుకుని ఓట్ల అక్రమాలకు పాల్పడుతోందని ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో భాగంగా అంబేద్కర్ సెంటర్ నుండి హనుమకొండ కలెక్టరేట్ వరకు ప్రజాస్వామ్య పరిరక్షణ పాదయాత్ర చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద 'ఇండియా' కూటమి భాగస్వామ్య పక్షాల ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి,కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, కుడా చైర్మన్ గుండు సుధారాణి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, సిపిఎం జిల్లా జి. ప్రభాకర్ రెడ్డి, న్యూ డెమొక్రసీ, తెలంగాణ జన సమితి జిల్లా నాయకులు నున్నా అప్పారావు, చిల్లా రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇండియా కూటమి నాయకులు కలిసి కేంద్ర ప్రభుత్వానికి, ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్లకార్డులతో నినాదాలు చేశారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట సర్ ప్రక్రియ పేరుతో కోట్లాది మంది ఓట్లు అక్రమంగా తొలగించిన కేంద్ర ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కె.ఆర్.నాగరాజు మాట్లాడుతూ స్వయంప్రతిపత్తి కలిగిన ఎన్నికల కమిషన్ వ్యవస్థను కేంద్రంలోని అధికార పార్టీ తన రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటోందని విమర్శించారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాలరాసేలా జరుగుతున్న అక్రమాలను అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో ఎన్నికల సంఘం విఫలమైందని మండిపడ్డారు. దేశంలో స్వేచ్ఛాయుత, పారదర్శక ఎన్నికలు జరగాలంటే ప్రస్తుత ఎన్నికల ప్రధాన అధికారి తప్పుకోవాలని స్పష్టం చేశారు. మొదట ఈడీ, సీబీఐని ఉపయోగించి ప్రతిపక్ష నాయకులను బిజెపిలో చేర్చుకున్నారని, నేడు ఓట్ చోరీకి పాల్పడుతూ అక్రమంగా ఎన్నికలలో గెలవాలని చూస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికలలో ఓట్ చోరీపై నోరు మెదపడం లేదని అన్నారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, అర్హులైన సామాన్యుల, పేదల ఓట్లను అక్రమంగా తొలగిస్తున్నదని మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్నిఅపహాస్యం చేస్తున్న సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తక్షణమే పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ మేరా కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ సంగ వెంకట్రాజం, కాంగ్రెస్ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ దుద్దిల్ల శ్రీను బాబు, డిసిసి మీడియా, కమ్యూనికేషన్ కమిటీ చైర్మన్ మార్క విజయ్ కుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, నాయకులు సిరబోయిన కరుణాకర్, ఆదరి శ్రీనివాస్, తోట బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ అర్హత ఉన్న పెన్షనర్లందరూ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

**ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం**

**టాప్రా జిల్లా అధ్యక్షులు పరికిపండ్ల వేణు**



**ఆత్మకూర్, అక్టోబర్ 5 (జనం సాక్షి):** అర్హులైన పెన్షనర్ పట్టభద్రులందరూ రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల కోసం తమ ఓటును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు పరికిపండ్ల వేణు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం అని, ప్రతి అర్హత కలిగిన పట్టభద్రుడు తన ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ముందుగానే ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. గతంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో పేరు ఉన్నప్పటికీ, కొత్తగా రూపొందించే ఓటరు జాబితా కోసం ప్రతి అర్హుడూ ఫారం -18 ద్వారా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలి, గత జాబితాలో పేరు ఉన్నదనే కారణంతో కొత్తజాబితాలో పేరు స్వయంచాలకంగా కొనసాగుతుందని భావించకూడదు. అందువల్ల అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నవంబర్ 6వ తేదీలోపు ఫారం - 18 ద్వారా ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకోవాలని, ఇతర వివరాలకు, ఓటర్ నమోదులో ఏర్పడే ఇబ్బందులకు జిల్లా శాఖను సంప్రదించాలని ఆయన కోరారు

# విజయ డెయిరీ పాల కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని జిల్లా, కలెక్టర్



**హనుమకొండ ప్రతినిధి అక్టోబర్ 5 (జనం సాక్షి) :**తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పాల ఉత్పత్తుల సంస్థ విజయ డెయిరీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాల ఉత్పత్తుల విక్రయ కేంద్రాలను సోమవారం హనుమకొండలో ప్రారంభించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ముఖ్య అతిథులుగా హాజరై ఈ కేంద్రాలను ప్రారంభించారు. హనుమకొండ బస్టాండ్ ఆవరణలో, అలాగే ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విజయ డెయిరీ పాల ఉత్పత్తుల కేంద్రాలను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాల ఉత్పత్తుల కేంద్రంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల ఉత్పత్తులను వారు పరిశీలించారు. ప్రజలకు నాణ్యమైన, స్వచ్ఛమైన పాల ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురావడంలో విజయ డెయిరీ కీలక పాత్ర పోషిస్తోందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని ప్రజలకు, ముఖ్యంగా బస్టాండ్‌కు వచ్చే ప్రయాణికులు, ఆసుపత్రులకు వచ్చే రోగులు, వారి సహాయకులు, సిబ్బందికి విజయ డెయిరీ ఉత్పత్తులు సులభంగా అందుబాటులో ఉండేలా ఈ కేంద్రాలను ఏర్పాటు చేయడం ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన పాల ఉత్పత్తులు అందుబాటులో ఉండేలా విజయ డెయిరీ విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారుఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి విజయ డెయిరీ సిబ్బందితో మాట్లాడి విక్రయ కేంద్రంలో అందుబాటులో ఉన్న పాల ఉత్పత్తులు, వాటి విక్రయ విధానం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ డీడీ ధనరాజ్. జీఎంహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకమండలి సభ్యులు ఈవి శ్రీనివాసరావు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# లాభాల వాటా ప్రకటించి 40శాతం కార్మికులకు ఇవ్వాలి



**నస్పూర్(జనంసాక్షి):**సింగరేణి 2025--26 ఆర్థిక సంవత్సర వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించి లాభాల్లో 40 శాతం వాటాను కార్మికులకు చెల్లించాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన సుమారు రూ.59 వేల కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరింది. ఈ మేరకు శ్రీరాంపూర్ ఏరియా గనులలో ఏఐటీయూసీ నాయకులు అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. దసరా సమీపిస్తున్నా వార్షిక లాభాలను ప్రకటించకపోవడం సరికాదని నాయకులు పేర్కొన్నారు. సింగరేణి ఉత్పత్తి,అభివృద్ధిలో కార్మికుల శ్రమ కీలకమని, వారికి 40 శాతం లాభాల వాటా చెల్లించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.59 వేల కోట్ల బకాయిలు వస్తే సంస్థ ఆర్థికంగా బలోపేతమై కార్మిక సంక్షేమానికి ఉపయోగపడతాయని తెలిపారు. డిమాండ్లు పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కందికట్ల వీరభద్రయ్య,ముష్కె సమ్మయ్య,కొట్టె కిషన్‌రావు, మోత్కూరి కొమురయ్య,రాచర్ల చంద్రమోహన్,బద్రి బుచ్చయ్య, అఫ్రోజ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## వాస్తవ లాభాల ఆధారంగా 36 శాతం చెల్లించాలి



**రెబ్బెన,అక్టోబర్05(జనంసాక్షి):**సింగరేణి సంస్థ 2025--26 ఆర్థిక సంవత్సరంలో సాధించిన వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించి, ఎలాంటి మినహాయింపులు లేకుండా లాభాల వాటాలో 36 శాతం కార్మికులకు చెల్లించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీజీబీకేఎస్) నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఖైరిగూడ ఓపెన్‌కాస్ట్ గనిలో టీజీబీకేఎస్ ఫిట్ కార్యదర్శి బొంగు వెంకటేష్ ఆధ్వర్యంలో ఫిట్ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ సాధించిన వాస్తవ లాభాలను పారదర్శకంగా ప్రకటించి, కార్మికులకు న్యాయమైన వాటా అందించాలని కోరారు. కార్యక్రమంలో కేంద్ర కమిటీ సభ్యుడు సంపత్ తిరుపతి, ఏరియా కార్యదర్శి ఓరం కిరణ్, ఏరియా సీనియర్ నాయకులు కాయిత స్వామి, కుదిరే మొగులయ్య, సంపత్‌రావు, ఏరియా ఆర్గనైజింగ్ కార్యదర్శి సంఘీ ప్రశాంత్, నాయకులు ముద్దం శ్రీనివాస్, దేవేందర్, బిక్షపతి, శివకృష్ణ, రాజమౌళి, రామచందర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు. కార్మికుల హక్కుల కోసం కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సంఘం నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

## పట్టభద్రులు ఓటుహక్కును నమోదు చేసుకోవాలి

**కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్**



**చెన్నారావుపేట, అక్టోబర్ 5 ( జనం సాక్షి ):** వరంగల్ - ఖమ్మం - నల్గొండ నియోజకవర్గ పట్టభద్రులు తమ ఓటుహక్కును నమోదు చేసుకోవాలని చెన్నారావుపేట మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, లింగాపురం మాజీ సర్పంచ్ తప్పెట రమేష్ అన్నారు. భారతదేశంలో గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి తేది 01- 11- 2023 లోపు గ్రాడ్యుయేషన్ / డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులు ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకొనుటకు అర్హులన్నారు. గతంలో ఓటు హక్కు కలిగి ఉన్న పట్టభద్రులు కూడా మళ్ళీ ఫారం 18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓటు నమోదు చేసుకోవాలనుకుంటున్న పట్టభద్రులు నియోజకవర్గంలో సాధారణ నివాసిగా ఉండాలని ఈనెల 06 లోపు దరఖాస్తు చేసుకొని పట్టభద్రులైన యువకులు ఉద్యోగులు, విద్యావంతులు ప్రతిఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## పేదింటి వైద్యానికి ఆర్థిక సాయం



**నెన్నెల, అక్టోబర్ 5 (జనంసాక్షి):** జెండా వెంకటాపూర్ గ్రామానికి చెందిన బండారి అంజలి వైద్య ఖర్చులకు డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న కోవిడ్ వాలంటీర్స్ నెన్నెల సభ్యులు వెంటనే స్పందించారు. వాట్సాప్ ద్వారా దాతలకు పిలుపునివ్వగా స్పందించిన దాతలు రెండు రోజుల్లో రూ.11,807 సేకరిం చారు.సోమవారం కోవిడ్ వాలంటీర్స్ నెన్నెల సమన్వయకర్త భీంపుత్ర శ్రీనివాస్ జలంపల్లి బాధిత కుటుంబానికి రూ.11,807 అందజేశారు. ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచిన దాతలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## బొక్కివాగు కట్టపై రోడ్డు మరమ్మతులు



**పెంచికల్ పేట్ అక్టోబర్ 5,జనంసాక్షి:** పెంచికల్‌పేట్ మండలంలోని ఎల్లుర్ గ్రామ పంచాయతీ పరిధిలోలోని మేరగూడ కు వెళ్లేందుకు రోడ్డు గుంతలుగా మారి పూర్తిగా చెడిపోవడంతో, సోమవారం రోజున సర్పంచ్ చప్పిడే. రవీందర్, ట్రాక్టర్ బ్లెడ్ సహాయంతో రహదారిని మరమ్మతు చేయడం జరిగిందని అన్నారు . మేరగూడ నుండి మండలం కేంద్రానికి నిత్యం రోజు వస్తూ ఉంటారని, వారి ఇబ్బంది ని చూసి బ్లెడ్ సహాయంతో గుంతలను పూడ్చడం జరిగింది ని అన్నారు ఈ కార్య క్రమంలో కార్యదర్శి శ్రీకాంత్, నాయకులు శోభన్, సంతోష్, లచ్చన్న, గ్రామ పంచాయతీ సిబ్బంది శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలకు సహకారం

### మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



**ఖానాపూర్ అక్టోబర్ 05 (జనం సాక్షి)** ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా అర్హులైన పేద ప్రజలు స్వంత ఇళ్లు నిర్మించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు విడుదల చేయడం పట్ల భారతీయ జనతా పార్టీ నాయకులు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం పట్టణంలోని తెలంగాణ చౌరస్తా లో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి నాయకులు పాలభిషేకం చేసి తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడారు. సొంతింటి కల నెరవేర్చుకోవాలనుకునే పేదలకు కేంద్రం విడుదల చేసిన నిధులు ఎంతో చేయూతనిస్తాయని, మోదీ ప్రభుత్వం అందిస్తున్న ఈ నిర్ణయం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అంకం మహేందర్, ఉపేందర్, ఏనుగందుల నారాయణ, బండిపెల్లి ప్రకాష్ గౌడ్, మనోజ్, ఆకుల శ్రీనివాస్, రమేష్ లతో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికహారం పంపిణీ



**పెంచికల్ పేట్ అక్టోబర్ 5,(జనంసాక్షి )** పెంచికల్ పేట్ మండలంలోని ఎల్కపల్లి, ఎల్లూర్, గ్రామపంచాయతీలోని అంగన్వాడీ కేంద్రాలలో సోమవారం రోజున, చిన్నారులకు బాలామృతం, అన్నప్రాసన చేయడం జరిగిందని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో లభించే పౌష్టికహారం తీసుకోవడం వల్ల పిల్లల్లో ఎదుగుదల, ఉంటుందని, అంగన్వాడీ కేంద్రాల్లో లభించే పౌష్టికహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్కపల్లిలో సర్పంచ్,భక్తు. రాంచందర్, ఎల్లుర్ లో చప్పిడే. రవీందర్, అంగన్వాడీ సిబ్బంది,పంచాయితీ, కార్యదర్శులు తదితరులుపాల్గొన్నారు.

# అవడం గ్రామంలో పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడి

### ఏడుగురు అరెస్ట్.. రూ.10,110 నగదు స్వాధీనం




**నెన్నెల, అక్టోబర్ 5 (జనం సాక్షి)** నెన్నెల మండలం అవడం గ్రామంలో డబ్బులు పందెంగా పెట్టి అక్రమంగా మూడు ముక్కలాట ఆడుతున్న ఏడుగురిని టాస్క్‌ఫోర్స్, నెన్నెల పోలీసులు కలిసి అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.10,110 నగదు, 52 పేకముక్కలు, నాలుగు సెల్‌ఫోన్లు, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం. అవడం గ్రామంలో పేకాట నిర్వహిస్తున్నట్లు నమ్మదగిన సమాచారం అందడంతో నార్కోటిక్ టీమ్/టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ నేతృత్వంలో ఎస్ఐ దీకొండ రమేష్, లచ్చన్న, సిబ్బంది, నెన్నెల పోలీసుల సహకారంతో దాడి నిర్వహించారు. ఈ సందర్భంగా డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు.పట్టుబడిన ఏడుగురు వ్యక్తులతో పాటు స్వాధీనం చేసుకున్న నగదు, పేకముక్కలు, సెల్‌ఫోన్లు, ద్విచక్ర వాహనాలను తదుపరి చట్టపరమైన చర్యల కోసం నెన్నెల పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు అప్పగించారు. అక్రమ పేకాట, జూదం వంటి కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. అక్రమ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని చెప్పారు.

## కాకా వెంకటస్వామి 97వ జయంతి: ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**తాండూర్, అక్టోబర్ 05(జనం సాక్షి)** కేంద్ర మాజీ మంత్రి, తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారుడు, బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానేత స్వర్గీయ కాక వెంకటస్వామి (కాకా) 97వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను స్మరిస్తూ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజా సేవలో తనదైన ముద్ర వేసిన కాకా వెంకటస్వామి గారి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు,బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గట్టు మురళీధర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగలింగు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఎన్రోల్మెంట్ కార్యాశాల



**పెద్దవంగర అక్టోబర్ 05(జనం సాక్షి )** పట్టభద్రుల ఓటర్ నమోదుకు కృషి చేయాలని లేగ రామ్మోహన్ రెడ్డి,అన్నారు.సోమవారం మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షుడు కట్టోజు భాస్కరాచారి, ఆధ్వర్యంలో పట్టబద్రుల ఎమ్మెల్సీ సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా బిజెపి పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి లేగ రామ్మోహన్ రెడ్డి,మాట్లాడుతూ.పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ప్రతి కార్యకర్త పట్టభద్రుల ఓటర్ నమోదుకు కృషి చేయాలని అది విదంగా ఈనెల 7వ తేదీ జనగామ జిల్లాలో మాన్యశ్రీ ప్రధానమంత్రి పాలన 25 వసంతాలు పూర్తి చేసుకోవడం సందర్భంగా సేవా జ్యోతి యాత్ర లో పెద్దవంగర మండలంనుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రభారి బిజెపి జనగాం జిల్లా ఉపాధ్యక్షులు చింత సృజన్ జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాములు గౌడ్, మండల కన్వీనర్ జిల్లా కార్యదర్శి సాయిని ఝాన్సీ,,జిల్లా ఓబీసీ మోర్చ ఉపాధ్యక్షులు సుధాకర్,జిల్లాఎస్ సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సోమన్న,బీజేవైఎం జిల్లా కార్యదర్శి సందీప్ కుమార్,ఓబీసీ మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు సాయి ప్రసన్న చారి,జిల్లా నాయకులు శ్యామ్,మండల ఉపాధ్యక్షుడు వెంకన్న,బూత్ అధ్యక్షులు రవి,కిరణ్,బాలు కార్యకర్తలు మురళి,వంశీ ,హరీష్, గణేష్, చచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి



### :కాంగ్రెస్, టీజేఎస్ నేతల డిమాండ్

**చిట్యాల, అక్టోబర్ 5( జనం సాక్షి):** ఓట్ల తొలగింపు ప్రక్రియకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని కాంగ్రెస్, తెలంగాణ జన సమితి (టీజేఎస్) నాయకులు డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్, టీజేఎస్ మండల అధ్యక్షుడు పుల్ల ప్రతాప్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా దబ్బెట అనిల్ మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ పెద్దల ఆదేశాల మేరకు ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ప్రత్యేక సమగ్ర సవరణ పేరిట క్షేత్రస్థాయిలో సర్వే చేసినప్పటికీ, ప్రతి నియోజకవర్గంలో 30 వేల నుంచి 50 వేల వరకు, తెలంగాణ వ్యాప్తంగా దాదాపు 50 లక్షల ఓట్లను అక్రమంగా తొలగిస్తున్నారని మండిపడ్డారు. ఓటు హక్కును కాపాడాల్సిన ఎన్నికల సంఘం పక్షపాతంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా వైస్ ప్రెసిడెంట్ పింగిలి జ్యోతి, మాజీ జడ్పీటీసీ ఓరం సమ్మయ్య, సర్పంచ్‌లు గుంటుపల్లి నాగమల్లేశ్వర్ రావు, కొడారి అశోక్, బండి భగవాన్, పర్లపెల్లి రవి, కొడారి ఓదెలు, టౌన్ అధ్యక్షులు గంగాధర రవీందర్, వేముల రాజు, సీనియర్ నాయకులు చిలుకల రాయకోమురు, బుర్ర శ్రీనివాస్ గౌడ్, నర్రా శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా...తస్లీమా మహ్మద్

### రిజిస్ట్రేషన్--స్టాంప్స్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అసోసియేట్ అధ్యక్షురాలిగా తస్లీమా మహ్మద్



**ములుగు ప్రతినిధి,అక్టోబర్05(జనం సాక్షి):**–తెలంగాణ రాష్ట్ర రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అసోసియేట్ అధ్యక్షురాలిగా ఉమ్మడి వరంగల్ పరిధిలోని చిట్స్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల భవన్‌లో నిర్వహించిన రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో తస్లీమాను అసోసియేట్ అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి జి.వెంకటేశ్వర్లు,టిజిఓ అధ్యక్షుడు శ్రీనివాస్ ప్రకటించి, నియామక పత్రాలు అందించాడు.రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖలో కీలకమైన బాధ్యతలు నిర్వహిస్తున్న తస్లీమా మహ్మద్‌కు అసోసియేషన్‌లో ముఖ్యమైన బాధ్యత అప్పగించడం పట్ల పలువురు గెజిటెడ్ అధికారులు హర్షం వ్యక్తం చేశారు.ఆమె ఎన్నిక అనంతరం సహచర అధికారులు,ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తస్లీమా మహ్మద్ మాట్లాడుతూ.. ప్రభుత్వ విధానాలను ప్రజలకు చేరవేయడంతో పాటు,ప్రజల అవసరాలు మరియు సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే బాధ్యత గల ఉద్యోగులుగా తమపై ప్రత్యేక బాధ్యత ఉందని,ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత కలిగేలా చేస్తానని తస్లీమా పేర్కొన్నారు.ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య ఉద్యోగులు ఒక వారధిగా పనిచేస్తూ పారదర్శకంగా,బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. అదే సమయంలో శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఉద్యోగుల హక్కులు,సంక్షేమం, విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యలు, పరిపాలనా పరమైన ఇబ్బందుల పరిష్కారానికి అసోసియేషన్ వేదికగా సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు.తనపై నమ్మకం ఉంచి సహకరించి అసోసియేట్ అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న గెజిటెడ్ అధికారులు, ఉద్యోగులకు తస్లీమా మహ్మద్ కృతజ్ఞతలు తెలిపారు.తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ఉద్యోగుల సంక్షేమానికి, శాఖ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఆమె పేర్కొన్నారు.తస్లీమా మహ్మద్ ఎన్నికతో రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ ఉద్యోగుల సమస్యలను ఉన్నతస్థాయిలో సమర్థవంతంగా ప్రస్తావించేందుకు మరింత బలమైన వేదిక లభించినట్లయిందని పలువురు ఉద్యోగులు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ప్రజలకు నేరుగా సేవలందించే రిజిస్ట్రేషన్ శాఖలో ఉద్యోగులపై పెరుగుతున్న పని భారం,పరిపాలనా సవాళ్లు,సేవలలో పారదర్శకత వంటి అంశాలపై అసోసియేషన్ మరింత చురుకైన పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని తస్లీమా పేర్కొన్నారు.

# సోలార్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే

### రూ. 6.50 కోట్ల వ్యయం
### 2.4 మెగావాట్ల సామర్థ్యం
### వి.జె ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో నిర్మాణం



**చిట్యాల,అక్టోబర్ 05( జనం సాక్షి):**మండలంలోని కైలాపూర్ శివారులో విజె ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో నిర్మించిన సోలార్ ప్లాంట్ ను సోమవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చేతుల మీదుగా ప్రారంభించారు. రూ. 6.50 కోట్ల అంచనా వ్యయంతో 2.4 మెగావాట్స్ సామర్థ్యం గల ఈ ప్లాంట్ నిర్మాణం పూర్తి కావడంతో సోమవారం ప్రారంభించారు. ప్లాంట్ నుంచి సమీపంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌కు ప్రత్యేక లైన్ ఏర్పాటు చేసి, విద్యుత్ కనెక్షన్‌ను అనుసంధానం చేశారు. దీంతో సోలార్ ప్లాంట్‌లో ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు సరఫరా చేసేందుకు మార్గం సుగమమైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ.. ప్రభుత్వం పునరుత్పాదక ఇంధన వనరులకు, ముఖ్యంగా సౌర విద్యుత్ ఉత్పత్తికి ప్రోత్సాహం అందిస్తోందన్నారు. సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు వివిధ అవకాశాలు కల్పించడంతో పాటు, అర్హత కలిగిన వారికి సబ్సిడీ వంటి ప్రోత్సాహకాలు కూడా అందిస్తున్నట్లు తెలిపారు.విద్యుత్ కొరతను అధిగమించేందుకు సౌర విద్యుత్‌ను విస్తృతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చి మండలంలో మరిన్ని సోలార్ విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. కైలాపూర్ శివారులో సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసిన వి.జె. ఎంటర్‌ప్రైజెస్ యాజమాన్యాన్ని ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దబ్బేట అనిల్,సర్పంచ్ కొడారి ఓదెలు నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ ఓరం సమ్మయ్య, చిలుకల రాయకోమురు,గడ్డం కొమురయ్య,కొర్రి సాంబశివుడు తదితరులు పాల్గొన్నారు.

# డి జె యజమానుల హక్కుల సాధన కోసం కార్యాచరణ



**ఖానాపూర్ అక్టోబర్ 05 (జనం సాక్షి)**నియోజకవర్గ పరిధిలోని డీజే సౌండ్ యజమానులు, నిర్వాహకులు, సిబ్బంది ఆత్మీయ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా డీజే యజమానుల సంఘం కార్యవర్గ సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. డీజే యజమానులందరూ ఐక్యంగా ఉంటూ తమ వృత్తిపరమైన సమస్యలను పరిష్కరించుకోవాలని, ఒకరికొకరు తోడ్పాటుగా నిలవాలని పిలుపునిచ్చారు. డీజే వృత్తిలో ఎదురవుతున్న సమస్యలపై పోరాడేందుకు, సంక్షేమం కోసం నియోజకవర్గ స్థాయిలో నూతన కార్యవర్గాన్ని త్వరలోనే ఎన్నుకోనున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ, పోలీసు శాఖ అనుమతులకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ, శబ్ద కాలుష్యం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. డీజే బుకింగ్‌లు, సమయపాలన విషయంలో యజమానుల మధ్య ఆరోగ్యకరమైన పోటీ, ఐక్యత సోదరభావం ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ఒకరికొకరు అండగా నిలబడే విధానాన్ని అవలంబించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. సభ్యులందరి సూచనలు, సలహాలు తీసుకొని భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను త్వరలోనే రూపకల్పన చేస్తామని ప్రతినిధులు వెల్లడించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ డీజే యజమానులు, ఆపరేటర్లు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాఠశాలకు ప్రింటర్ బహుకరణ



**పాలకుర్తి, అక్టోబరు 05(జనంసాక్షి)** మండలంలోని దర్దేపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు సోమవారం పాలకుర్తి టెంపుల్ కాలనీ హెచ్ఎం ఇమ్మడి అశోక్ ప్రింటర్న్ ను అందచేశారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల హెచ్ఎం వనజారాణి మాట్లాడుతూ పాఠశాలకు రూ.15 వేలు విలువ కలిగిన ప్రింటర్న్ ను అందచేయడం అభినందనీ యమన్నారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన గ్రామానికి చెందిన ఇమ్మడి అశోక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ లు దేవగిరి సూర్యప్రకాష్, ఉప్పలయ్య, పోగు వెంకటనర్సయ్య, శ్రీనివాస్, ఉమారాణి, రజిత తదితరులు పాల్గొన్నారు.

# తొలిముద్దతో ఆరోగ్య భవితకు పునాది

### కౌన్సిలర్ కుత్బోద్దీన్



**ములుగు ప్రతినిధి,అక్టోబర్ 05 (జనం సాక్షి):**–అంగన్వాడీ తొలిముద్ద బాలల ఆరోగ్య భవితకు పునాది వేస్తుందని ములుగు మున్సిపాలిటీ 16వ వార్డు కౌన్సిలర్ ఎండి కుత్బోద్దీన్ అన్నారు.ములుగు పట్టణంలోని బ్యాంకు కాలనీ అంగన్వాడీ కేంద్రంలో సోమవారం నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారులకు పోషకాహారం తినిపించారు. గర్భిణులు,బాలింతలు,చిన్నారులకు అంగన్వాడీల ద్వారా ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, పిల్లలు అంగన్వాడీ టీచర్ ఎ.సుగుణ, ఆయమ్మ రోజా తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ లో విద్యార్థులకు అల్పాహారం

### సర్పంచ్ జంగిడి శ్రీనివాస్ ముదిరాజ్



**మల్హర్, అక్టోబర్ 5 (జనం సాక్షి )**మండలంలోని ఎడ్లపల్లి తెలంగాణ మోడల్ స్కూల్‌లో సోమవారం విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎడ్లపల్లి గ్రామ సర్పంచ్ జంగిడి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ జంగిడి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యానికి పౌష్టికాహారం ఎంతో ముఖ్యమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అల్పాహారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ వేల్పుల రమేష్, వార్డు సభ్యులు, ఎంఈఓ లక్ష్మణ్ బాబు, పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్ పూర్ణచందర్ రావు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ మండల కమిటీ ఎన్నిక



**చెన్నారావుపేట, అక్టోబర్ 5( జనం సాక్షి):** చెన్నారావుపేట మండల ఆయిల్ ఫామ్ కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. ఆయిల్ ఫామ్ జిల్లా కమిటీ అధ్యక్షులు నంద్యాల కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి, సహాయ కార్యదర్శి పండుగ నర్సిరెడ్డి, పురం మల్లయ్యల ఆధ్వర్యంలో నూతన మండల కమిటీ అధ్యక్షులుగా బానాపురం రాజేందర్, ఉపాధ్యక్షులుగా అందె వెంకట్ రాములు, బానోతు విజేందర్, ప్రధాన కార్యదర్శిగా అమ్మిరెడ్డి అనిల్, కార్యదర్శిగా కంది మల్లారెడ్డి, సహాయ కార్యదర్శిగా బొడ్డుపల్లి కుమార స్వామి, సభ్యులుగా బత్తుల వీరయ్య చౌదరి, పైస కొమ్మాలు, జాటోత్ వినోద్, వట్టె రవి కిరణ్ రెడ్డి, పరకాల కొమురయ్య, బానోతు హరిలను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## జ్ఞానేశ్ కుమార్‌ను బాధ్యతల నుంచి తప్పించాలి



**పాలకుర్తి, అక్టోబరు 05(జనంసాక్షి)** ఎన్నికల ప్రదాన కమీషనర్ జ్ఞానేష్ కుమార్ ను వెంటనే బాధ్యతల నుంచి తప్పించాలని సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహం ఎదుట డిమాండ్ చేస్తూ నిరసన చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా నాయకుడు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచెర్ల సారయ్య మాట్లాడారు. సీఈవో జ్ఞానేష్ కుమార్ రాజ్యాంగ బద్ధమైప పదవిలో ఉండి నిజాయితీ వ్యవహరించాల్సి పోయి. దేశంలోని భారత పౌరుల ఓట్లను తొలగించడంలో కీలమైన పాత్ర పోషిస్తున్న సీఈవో వెంటనే తన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోమ సత్యం. ఏదునూరి మదార్, మల్లేష్, కోట రాజు, కాకర్ల పద్మ, కొండమ్మ, బాస్కర్. వేల్పుల కొమురయ్య. తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### జిఇసీఓ గాయత్రి



**మహబూబాబాద్, అక్టోబర్ 05(జనం సాక్షి):** హాస్టల్ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని మహబూబాబాద్ జి ఈ సి ఓ వై గాయత్రి విద్యార్థినులకు సూచించారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మోడల్ స్కూల్ బాలికల హాస్టల్ లో సోమవారం హాస్టల్లో ఉండే బాలికలకు పెట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెట్టి ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా పయనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఇంచార్జి ప్రిన్సిపాల్ ఉపేందర్, కేర్ టేకర్ అనూష, విద్యార్థినులు పాల్గొన్నారు.

## గిరిజన యువతకు పోలీసు ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

### ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన గిరిజన యువతీ, యువకులకు పోలీసు ఉద్యోగాల కోసం ఉచిత శిక్షణ అందించనున్నట్లు ఏటూరునాగారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పో తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోలీసు కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగాల సాధనకు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులకు ఉచిత భోజనం, వసతి సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు.అర్హత కలిగిన గిరిజన యువత కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్, స్టడీ సర్టిఫికెట్లు, పోలీసు ఉద్యోగానికి దరఖాస్తు చేసిన పత్రం నకలుతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు పోలీసు రిక్రూట్ మెంట్ నిబంధనలకు అనుగుణంగా ఉండాలని, ఆసక్తి గల వారు అక్టోబర్ 9 సాయంత్రం 5 గంటల్లోగా ఏటూరునాగారం ఐటీడీఏ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని పీఓ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని గిరిజన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక చేయూత



**చిట్యాల, అక్టోబర్ 05( జనం సాక్షి ) :** ఆపదలో ఉన్న స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు పదవ తరగతి 2006 బ్యాచ్‌కు చెందిన బాల్యమిత్రులు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన పెండెల ప్రవీణ్ తండ్రి క్రీ.శే. సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషాదంలో ఉన్న ప్రవీణ్ కుటుంబాన్ని పరామర్శించిన ఆయన బాల్యమిత్రులు, కుటుంబానికి తమవంతు ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు పదవ తరగతి స్నేహితులంతా కలిసి రూ.20 వేల నగదును జమ చేసుకుని.. మృతుడి దశదినకర్మ సందర్భంగా స్వగ్రామమైన వెల్లంపల్లిలో బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయంగా అందజేశారు. ఇలా, తమ బ్యాచ్ మిత్రబృందంలో ఆపదలో ఉన్న స్నేహితుల కుటుంబాలకు ఆర్థిక సహాయాలు అందజేయడం 15వ సారి అని తెలిపారు. ఆపద సమయంలో తమ స్నేహితుల కుటుంబాలకు అండగా నిలవడం ద్వారా తమ మధ్య ఉన్న అనుబంధాన్ని, మానవీయతను చాటుకున్నారు.ఏళ్ల క్రితం కలిసి చదువుకున్న స్నేహితులు.. కాలం గడిచినా తమ బంధాన్ని మరువకుండా కష్టకాలంలో తోడుగా నిలవడం పలువురి ప్రశంసలు అందుకుంది. స్నేహం అంటే కేవలం సంతోషాలను పంచుకోవడం మాత్రమే కాదని, కష్టసమయంలో ఒకరికొకరు అండగా నిలవడమే నిజమైన స్నేహబంధమని వారు చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు చింతల మహేందర్, మురహరి భానుచందర్, కట్కూరి కుమార్, పాశిగంటి మహేందర్, కలికోట లక్ష్మణ్, సిలివేరి రవీందర్, రాయిని శ్రీకాంత్, దూడపాక రాజేందర్, కప్పల రాజేష్, సిలివేరి రవీందర్, గుర్రపు రాజేందర్ , రేణికుంట్ల రమాకాంత్, ఎండి చాంద్ పాషా పాల్గొన్నారు.

# బాలసదనం చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

### జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ములుగు ప్రతినిధి,అక్టోబర్05 (జనం సాక్షి):**–బాలసదనంలోని చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తూ,మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అన్నారు.సోమవారం జిల్లా కేంద్రం లోని ఆర్ అండ్ బి అతిథి గృహం ఎదురుగా ఉన్న బాలసదనాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు.బాలికలకు కల్పిస్తున్న వసతులు,అందిస్తున్న ఆహారం,విద్య, సంరక్షణకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బాలసదనంలో ప్రవేశం పొందే బాలికల పరిస్థితులు, ప్రవేశ ప్రక్రియను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. తల్లిదండ్రులు లేని బాలికలు,తల్లి లేదా తండ్రిని కోల్పోయిన బాలికలతో పాటు కుటుంబ పరిస్థితుల కారణంగా సరైన సంరక్షణ,చదువుకు దూరమవుతున్న బాలికలకు ఆశ్రయం కల్పిస్తున్నట్లు తెలిపారు.బాలికలకు వసతితో పాటు ఉదయం అల్పాహారం,సాయంత్రం చిరుతిండి,రాత్రి భోజనం అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు.పాఠశాల రోజుల్లో మధ్యాహ్న భోజనం పాఠశాలలోనే తీసుకుంటారని,సెలవు రోజుల్లో బాలసదనంలోనే అందిస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి వచ్చేందుకు ప్రత్యేకంగా అద్దె వాహనాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.బాలికల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా క్రమం తప్పకుండా యోగా నేర్పిస్తున్నట్లు పేర్కొన్నారు.బాలసదనంలో కల్పిస్తున్న వసతులు బాగున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం చిన్నారులకు పౌష్టికాహార లడ్డూలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాలసదనంలోని చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తూ,మెరుగైన వసతులు కల్పించాలని సూచించారు.బాలికల విద్య, ఆరోగ్యం,సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,వారి అవసరాలను గుర్తించి తగిన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.చిన్నారులు ఆత్మవిశ్వాసంతో చదువులో ముందుకు సాగేలా ప్రోత్సహించాలని కలెక్టర్ పేర్కొన్నారు.బాలసదనంలో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తూ,చదువుతో పాటు యోగా,ఆటలు,ఇతర సృజనాత్మక కార్యక్రమాల్లో పాల్గొనేలా చూడాలని సూచించారు. బాలికలతో తరచూ మాట్లాడి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత,జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఓంకార్,జిల్లా మిషన్ సమన్వయకర్త రమాదేవి,బాలల సహాయ సమన్వయకర్త నరేష్, బాలసదనం పర్యవేక్షకురాలు శ్యామల సిబ్బంది పాల్గొన్నారు.

# మరణానంతరం శరీరదానం.. భావి వైద్యుల పరిశోధనలకు బాసట!

### ఎర్రోజు శేఖర్, బోడ కిషన్ అంగీకార పత్రాలు




**మహబూబాబాద్, అక్టోబర్ 05 (జనం సాక్షి):**అవయవ, నేత్ర, శరీరదానాల ప్రాధాన్యతను గుర్తించి మహబూబాబాద్‌కు చెందిన ఎర్రోజు శేఖర్, బోడ కిషన్ మరణానంతరం తమ పార్థివ దేహాలను వైద్య పరిశోధనలు, భావి వైద్యుల శిక్షణకు ఉపయోగపడేలా మహబూబాబాద్ మెడికల్ కాలేజీకి అందించేందుకు అంగీకార పత్రాలను సోమవారం ఉదయం లయన్స్ క్లబ్ బాధ్యులకు అందజేశారు. శరీరదానానికి ముందుకొచ్చిన వారిని ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రతినిధులు అభినందించారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొండపల్లి కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మనం జీవించి ఉన్న సమయంలో రక్తదానం చేయడంతో పాటు, మరణానంతరం అవయవాలు, నేత్రాలు, శరీరాన్ని దానం చేయడం ద్వారా ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపవచ్చన్నారు. శరీరదానం ద్వారా భావి వైద్యులకు ఎంతో ఉపయోగకరమైన వైద్య పరిశోధనలు, శిక్షణకు అవకాశం కలుగుతుందని తెలిపారు.అవయవదాన జిల్లా సెక్రటరీ పరకాల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. మరణానంతరం శరీర, నేత్ర, అవయవదానాల ప్రాముఖ్యతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడమే లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యమన్నారు. సమాజంలో శరీర, అవయవదానంపై ఉన్న అపోహలను తొలగించి, మరింత మంది దానానికి ముందుకు వచ్చేలా చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రముఖ వైద్యులు లయన్ డాక్టర్ వీరన్న మాట్లాడుతూ మరణానంతరం శరీర, నేత్ర, అవయవదానం ద్వారా సమాజానికి అందించే సేవ అమూల్యమైనదని వివరించారు. శరీరదానం వైద్య విద్యార్థులకు మానవ శరీర నిర్మాణంపై ప్రత్యక్ష అవగాహన కల్పించడంతో పాటు వైద్య రంగ అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.మరో ప్రముఖ వైద్యులు బానోతు నెహ్రూ రాథోడ్ మాట్లాడుతూ శరీర, నేత్ర, అవయవ, రక్తదానాలపైబ ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. దానాలపై శాస్త్రీయ అవగాహన పెంపొందిస్తే మరింత మంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మహబూబాబాద్ కార్యదర్శి పారుపల్లి రమేష్ బాబు, లయన్స్ సభ్యులు అనుమాల వెంకటేశ్వర్లు, బవిరిశెట్టి నాగేశ్వరరావు, చౌడవరపు సుధాకర్, ఉషోదయ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు పాల బిందెల మల్లయ్య, కార్యదర్శి శసంబయ్య, సభ్యులు కల్లెం వెంకట్ రెడ్డి, కాఫీ క్లబ్ బాధ్యులు ఆకుల రాజు, వంగ రామన్న, చిదిరాల శరత్, నరెడ్ల రమేశ్, ఆకుల శ్రీకాంత్, ముల్లంగి మోహన్ రెడ్డి, ఆరీఫ్, మిత్రా వాకర్స్ సభ్యులు లింగన్న, వెంకన్న, వసంత, ప్రభాకర్ రెడ్డి, నయీంలతో పాటు లయన్స్ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ మాన్యత క్లబ్ అద్యక్షురాలు వేలూరు శ్యామలాదేవి, కార్యదర్శి బండి అరుణ, కోశాధికారి పరకాల కళావతి, క్లబ్ సభ్యులు కైరణకొండ లలిత, వడ్డేపల్లి సునిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి దరఖాస్తును పరిశీలించి గడువులోగా పరిష్కరించాలి

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం జిల్లా వ్యాప్తంగా మండల, డివిజన్, జిల్లా స్థాయిల్లో మూడు దశల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను ఆయా స్థాయిల్లో అధికారుల దృష్టికి తీసుకురావచ్చని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయ ప్రజావాణి, ప్రజా దర్బార్, గిరిజన దర్బార్‌తో పాటు మండల, డివిజన్, జిల్లా స్థాయి ప్రజావాణి కార్యక్రమాల్లో అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు ఆన్లైన్ లో నమోదు చేయాలని ఆదేశించారు. సమస్యపై క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి, పరిష్కారానికి తీసుకున్న చర్యలు, ప్రస్తుత స్థితిని ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. ఈ వివరాలను ఉన్నతాధికారులకు, ఫిర్యాదుదారులకు సకాలంలో తెలియజేయాలని సూచించారు. ఫిర్యాదులో పేర్కొన్న సమస్య ఏమిటి, అది ఎందుకు ఉత్పన్నమైంది, పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలేమిటి అనే అంశాలను స్పష్టంగా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. సమస్య పరిష్కారం సాధ్యమా, సాధ్యం కాకపోతే అందుకు గల కారణాలేమిటి అనే వివరాలను కూడా ఫిర్యాదుదారులకు తెలియజేయాలన్నారు. దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా నిర్దేశిత గడువులోగా పరిష్కార ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంపై ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రతి అర్జీపై అధికారులు బాధ్యతతో స్పందించి, పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గత ప్రజావాణిలో అందిన దరఖాస్తుల పరిష్కార స్థితిని సంబంధిత అధికారులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు చేపట్టిన చర్యలు, పరిష్కారం కావాల్సిన అంశాలపై సమీక్షించి, సత్వర చర్యలు చేపట్టాలని సూచించారు. నూతన సమీకృత కలెక్టరేట్‌లో ఆయా శాఖలకు కేటాయించిన కార్యాలయాలను వెంటనే ప్రారంభించి, పరిపాలనా కార్యకలాపాలు కొనసాగించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖలన్నీ తమ కార్యాలయాలను నూతన సమీకృత కలెక్టరేట్‌కు తరలించి, ప్రజలకు సేవలు అందించాలని స్పష్టం చేశారు. కలెక్టరేట్ లోని ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలకు సంబంధించి 8, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి 1, పింఛన్లకు సంబంధించి 2, ఉద్యోగాలకు సంబంధించి 9, ఇతర శాఖలకు సంబంధించి 4 చొప్పున మొత్తం 24 దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## డ్రైనేజీలోకి మల మూత్రాదులు

● యజమానిపై చర్యలు తీసుకోవాలి

● మున్సిపల్ గ్రీవెన్స్ లో స్థానికుల ఫిర్యాదు

**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 05( జనం సాక్షి) :** సెప్టిక్ ట్యాంక్ లేకుండా డైరెక్ట్ గా మోరి లోకి మలమూత్రాదులు వదులుతూ అపరిశుభ్ర వాతావరణ నికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం వరంగల్ నగరపాలక సంస్థ గ్రీవెన్స్ లో కమిషనర్ కు స్థానికులు పిట్ట సత్యనారాయణ తదితరులు ఫిర్యాదు చేశారు. వరంగల్ నగరంలోని సాకరాశి కుంట ఇసుకద్ద జంక్షన్ సమీపంలో శివనగర్ వైపు వెళ్లే దారిలో ఇంటి నెంబర్ 16-4-424 మూడంతస్తుల భవనం ఉంది. ఇందులో ఎస్సీ బాలికల వసతిగృహం, ఎస్బిఐ బ్యాంకు, అదేవిధంగా మూడవ అంతస్తులో ఒక లాడ్జ్ (తేలు సంపత్ కుమార్) కిరాయికి ఉంటున్నారు. మొత్తం సుమారు 300 మంది ఉన్నారు. అయితే ఈ భవనానికి సెప్టిక్ ట్యాంక్ లేకపోవడంతో రోజు వదిలిన మలమూత్రాదులు భవనం ముందున్నటువంటి మోరిలోకి డైరెక్ట్ గా వదలడం వల్ల తీవ్ర అపరిశుభ్రత, దుర్వాసన, అనారోగ్యకరమైన వాతావరణం ఏర్పడింది. అంతేకాకుండా మున్సిపల్ వాళ్లు శుభ్రం చేసే క్రమంలో చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఏళ్ల తరబడి ఈ వ్యవహారం నడుస్తుంది. ఇంతమంది ఉంటున్న అటువంటి ఈ భవనంలో సెప్టిక్ ట్యాంక్ లేకుండా ఇలా నిర్వహించడం వల్ల స్థానికులకు బాట సారులకు ఇబ్బంది కలుగుతుంది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పరిశీలించి ఇంటి యజమాని పై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## కష్టపడితే విజయం ఖాయం

ఆకాంక్షించారు. అనంతరం అధికారులతో కలిసి అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు డిఎస్పి రవీందర్, ఎస్పి ఇన్స్పెక్టర్ ప్రతాప్, ములుగు సిఐ సురేష్ ఆర్ఐ స్వామి, విశ్వ కోచింగ్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ విశ్వనాథ్, ఎస్సై లు ఆర్ఎస్ఐ లు మరియు సిబ్బంది మరియు శిక్షణ అభ్యర్థులు పాల్గొన్నారు.

## 7న సేవా జ్యోతి ర్యాలీ

పాలకుర్తి, అక్టోబరు 05(జనంసాక్షి) ఈ నెల 7న జనగామ జిల్లా కేంద్రంలోని భారతీయ జనతాపార్టీ అధ్వర్యంలో నిర్వహించే సేవా జ్యోతి ర్యాలిని విజయవంతం చేయాలని. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బాగాల నవీన్రెడ్డి కోరారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర ఫం క్షన్ హాలులో నిర్వహించిన ఆ పార్టీ మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరైన నవీన్ రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో ఓటరు నమోదు కార్యక్రమంలో బీజేపీ నాయకులు చురుగ్గా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయ కులు మారం రవికుమార్, పెనుగొండ సోమేశ్వర్, లాకావత్ రవి, పబ్బా సం తోష్ పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి: చల్లా ధర్మారెడ్డి

**పరకాల, అక్టోబర్ 5,(జనం సాక్షి):** వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను పార్టీ శ్రేణులు ప్రతిష్టాత్మకంగా తీసుకుని క్షేత్రస్థాయిలో విస్తృతంగా పనిచేయాలని సూచించారు. సోమవారం పరకాల పట్టణంలో పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై నిర్వహించిన సన్నాహక సమావేశంలో చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో విజయం సాధించాలంటే ముందుగా అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఓటరు నమోదు పూర్తయ్యేలా చూడాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ప్రతి వార్డులోని పట్టభద్రులను గుర్తించి, వారిని సంప్రదించి ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని సూచించారు. ఓటరు నమోదు ప్రక్రియకు సంబంధించి పట్టభద్రులకు ఎలాంటి సందేహాలు ఉన్నా నివృత్తి చేస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నమోదు చేసుకునేలా చూడాలన్నారు. గతంలో పట్టభద్రుల ఓటరుగా నమోదైన వారు సైతం తాజా



ఓటరు జాబితా కోసం మళ్లీ నమోదు చేసుకోవాల్సి ఉన్నందున ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని చల్లా ధర్మారెడ్డి సూచించారు. వార్డుల వారీగా నాయకులు బాధ్యతలు తీసుకుని నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ శ్రేణులంతా ఇప్పటి నుంచే సమన్వయంతో పనిచేయాలని, ప్రతి పట్టభద్రుడిని కలిసి ఓటరు నమోదుతో పాటు ఎన్నికల ప్రాధాన్యతను వివరించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా కృషి చేస్తూ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని చల్లా ధర్మారెడ్డి అన్నారు.

## పదవి లేకున్నా ప్రజాసేవలో ముందడుగు!

● హైలెవల్ వంతెన గుంతకు ఏల సుందర్ పరిష్కారం..

● వాహనదారులకు ఊరట



**దేవరుప్పుల, అక్టోబర్ 05 (జనం సాక్షి):** దేవరుప్పుల మండల కేంద్రంలోని హైలెవల్ వంతెనపై ఏర్పడిన ప్రమాదకర గుంతపై సోమవారం వెలువడిన వార్తలకు స్పందించిన బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు, సుందర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏల సుందర్ స్వచ్ఛందంగా మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఊరటనిచ్చారు. వంతెనపై గుంత ఏర్పడి నెలలు గడుస్తున్నా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో వాహనదారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గుర్తించిన ఏల సుందర్ వెంటనే స్పందించారు. జేసీబీని ఏర్పాటు చేసి గుంత వద్ద పగిలిన కాంక్రీట్ పెచ్చులను తొలగించి, గుంతను చదును చేయించారు. అనంతరం కాంక్రీట్ పోయించి వంతెనపై మరమ్మతులు చేయించారు. దీంతో నిత్యం రాకపోకలు సాగించే వాహనదారులకు ప్రమాదభయం, ఇబ్బందులు తొలగాయి. గత సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున పోటీ చేసి ఓటమి పాలైనప్పటికీ ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో ఏల సుందర్ ముందుకు రావడం స్థానికంగా చర్చనీయాంశమైంది. పదవిలో లేకున్నా ప్రజా సమస్యపై స్పందించి స్వచ్ఛందంగా మరమ్మతులు చేపట్టడంపై గ్రామ ప్రజలు, వాహనదారులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులపై తక్షణ చర్యలు తీసుకోవాలి

● గత వారం ఫిర్యాదుల పరిష్కార పురోగతిపై సమీక్ష

**వరంగల్ ఎంజీఎం, అక్టోబర్ 5 (జనంసాక్షి):** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం అందించడమే ప్రజావాణి కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్న అన్నారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ ప్రజల నుంచి 81 దరఖాస్తులను స్వీకరించారు. ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య స్వభావాన్ని బట్టి సంబంధిత విభాగాలకు అప్పగించి, నిర్దేశిత సమయంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతతో పరిగణించాలని, సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యానికి తావివ్వరాదని కమిషనర్ స్పష్టం చేశారు. ప్రజలకు అందించే ప్రతి సేవలో పారదర్శకత, జవాబుదారీతనం, వేగం ఉండాలని సూచించారు. గత వారం ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కార పురోగతిని కమిషనర్ విభాగాల వారీగా సమీక్షించారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను తక్షణమే



పరిష్కరించడంతో పాటు, తీసుకున్న చర్యలు, పరిష్కార వివరాలను సంబంధిత ఫిర్యాదుదారులకు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను కేవలం దరఖాస్తులుగా కాకుండా, పౌరుల సమస్యలకు పరిష్కారం అందించాల్సిన బాధ్యతగా అధికారులు భావించాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం లేదా అనవసర జాప్యం చోటుచేసుకుంటే సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని కమిషనర్ స్పష్టం చేశారు. విభాగాల వారీగా స్వీకరించిన దరఖాస్తులు..టౌన్ ప్లానింగ్ 32, ఇంజినీరింగ్ 28, ఆరోగ్యం, పారిశుద్ధ్యం: 9, రెవెన్యూ 9, నీటి సరఫరా 3, మొత్తంగా 81 దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణి అనంతరం అధికారులతో కమిషనర్ మాట్లాడుతూ బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గతంలో మాదిరిగా సమగ్ర ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. పండుగల నేపథ్యంలో ప్రజల రద్దీ, ప్రధాన కార్యక్రమాలు జరిగే ప్రాంతాలను దృష్టిలో ఉంచుకుని పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, రహదారుల మరమ్మతులు, వెలుగుల ఏర్పాటు తదితర మౌలిక సదుపాయాలను ముందస్తుగా సిద్ధం చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన వెరిఫికేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. దరఖాస్తుల పరిశీలన, క్షేత్రస్థాయి వెరిఫికేషన్ ప్రక్రియను సమన్వయంతో చేపట్టి, పెండింగ్ లేకుండా నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకం ప్రయోజనాలు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సూపరింటెండింగ్ ఇంజినీర్ రాజ్‌కుమార్, డీఎఫ్ఓ శంకర్‌లింగం, సీహెచ్ఓ లక్ష్మారెడ్డి, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరాణి, సమ్మయ్య, సెక్రటరీ అనిల్‌బాబులతో పాటు వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్‌ఎం పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ

- **దళారులను నమ్మి మోసపోవద్దు**
- **డీఎంహెచ్‌ఓ డా. బి. రాజా రెడ్డి**



వరంగల్ ఎంజీఎం,అక్టోబర్ 5 **(జనంసాక్షి):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, వరంగల్ డా. బి. రాజా రెడ్డి ఒక ప్రకటనలో మాట్లాడుతూ, కమిషనర్, వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, హైదరాబాద్ వారి సర్క్యులర్ మేరకు జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) పరిధిలోని వివిధ పోస్టులను కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ విధానంలో భర్తీ చేయడానికి కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్, వరంగల్ అప్రూవల్ తో నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు.అర్హత కలిగిన అభ్యర్థులు నోటిఫికేషన్‌లో పేర్కొన్న నిబంధనల ప్రకారం ఈ నెల 9 తేదీ సాయంత్రంలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నియామక ప్రక్రియను మెరిట్, రోస్టర్ మరియు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, విధానాల ప్రకారం పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు.నియామకాల విషయంలో ఎటువంటి వదంతులు లేదా తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, దళారులను ఆశ్రయించి డబ్బులు చెల్లించి మోసపోవద్దని అభ్యర్థులకు సూచించారు.

ఎవరైనా ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు డిమాండ్ చేయడం లేదా తప్పుడు నియామక ఉత్తర్వులు చూపించడం వంటి విషయాలు తమ దృష్టికి వస్తే, సంబంధిత ఆధారాలతో అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. అటువంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.అదేవిధంగా, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి సంబంధించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నుంచి ఎటువంటి నియామక నోటిఫికేషన్ జారీ కాలేదని, అలాగే ఈ కార్యాలయం ద్వారా ఎవరికీ నియామక ఉత్తర్వులు జారీ చేయలేదని డా. రాజా రెడ్డి స్పష్టం చేశారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి సంబంధించిన నియామకాలు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఈ) పరిధిలో ఉంటాయని తెలిపారు.ఈ విషయానికి సంబంధించి తమ కార్యాలయంలో ఎటువంటి ఫిర్యాదు నమోదు కాలేదని కూడా ఆయన పేర్కొన్నారు.అభ్యర్థులు అధికారిక నోటిఫికేషన్లను మాత్రమే నమ్మాలని, అనధికార వ్యక్తులు, దళారుల మాటలు నమ్మి డబ్బులు చెల్లించి మోసపోవద్దని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కోరారు.



## వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా 101ఏ గవర్నర్ ఎన్నికకు నామినేషన్లు

వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 05( జనం సాక్షి) : వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో 2027 సంవత్సరానికి వరంగల్ జిల్లా గవర్నర్‌ను ఎన్నుకునేందుకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను సోమవారం నగరంలోని ములుగు రోడ్డులోని వాసవి మాత ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. జిల్లా గవర్నర్ ఎన్నికకు సంబంధించిన కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎన్నికల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో ఎన్నికల అధికారిగా దాచేపల్లి సీతారాం, సభ్యులుగా మాలే యోగేశ్వర్‌రావు, అంచూరి శ్రీనివాస్, దొడ్డ మోహన్‌రావు, గార్లపాటి సంతోష్‌కుమార్, గంపా సాంబమూర్తి తదితరులు వ్యవహరించారు. జిల్లా గవర్నర్ ఎన్నికల ప్రక్రియను మంచాల విజయ్‌కుమార్ పర్యవేక్షించనున్నట్లు పేర్కొన్నారు. కాగా జిల్లా గవర్నర్ పదవికి గుమడవెల్లి సత్యనారాయణ రావు నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ల గడువు పూర్తయ్యేసరికి ఒక్క నామినేషన్ మాత్రమే దాఖలు అయిందని కమిటీ సభ్యులు తెలిపారు. త్వరలో సభ్యులందరి సమక్షంలో గవర్నర్ ఎన్నిక ఫలితాలను వెల్లడించనున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని వివిధ వాసవి క్లబ్స్‌కు చెందిన ప్రతినిధులు, సభ్యులు సుమారు 150 మంది వరకు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ లు అందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

- **రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కుందూరు గోపాల్ రెడ్డి**



హనుమకొండ ప్రతినిధి అక్టోబర్ 5 **(జనం సాక్షి) :** వరంగల్ ఖమ్మం నల్గొండ గ్రాడ్యుయేట్ లు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కుందూరు గోపాల్ రెడ్డి పిలుపు ఇచ్చారు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నోటిఫికేషన్ ప్రకారం నవంబరు ఒకటో తేదీ వరకు అర్హత కలిగిన వారు నవంబర్ 6 వ తేదీ లోపల ఫారం 18 లో ఆన్లైన్ లో కానీ హార్డ్ కాపీ ద్వారా కానీ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు నమోదు చేసుకున్న అభ్యర్థులతో 25.11.2026 న డ్రాఫ్ట జాబితా పబ్లిష్ చేయడం జరుగుతుందని అందులో ఏవైనా అభ్యంతరాలు ఉంటే డిసెంబర్ 25 వరకు సంబంధిత తహసీల్దారు కార్యాలయం లో సమర్పించాలని తెలిపారు 30 డిసెంబర్ 2026 న తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు.

## వెంకటేశ్వర్ల పల్లి గ్రామాన్ని పట్టించుకునే నాధుడే లేరా..!

- **గ్రామం మూడుముక్కలాటగా కావడం వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం..**
- **శిలాఫలకాలకే పరిమితమా పనులు ప్రారంభం ఇంకెప్పుడు..**
- **జర మా గ్రామం పై కన్నేయండి ఎమ్మెల్యేకు గోడు వెళ్ళబోసుకుంటున్నా సర్పంచ్..**



నడికుడ అక్టోబర్ 5 (జనం సాక్షి) : నడికుడ మండలం వెంకటేశ్వర్ల పల్లి గ్రామం మూడుముక్కలాటగా అయింది గ్రామానికి తల్లి ఎవరో తండ్రి ఎవరో తేల్చుకోలేని స్థితిలో గ్రామ ప్రజలు నిరుత్సాహ స్థితిలో ఉన్నారు. పోలీస్ స్టేషన్ పరకాలకి. రెవిన్యూ ఉపాధి హామీ నడికుడ కి. గ్రామ అభివృద్ధి సంక్షేమం కమలాపూర్ లో ఉంచడం జరిగింది మూడు మండలాలు తిరుగుతూ గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటూ నేతల ప్రదక్షిణలు చేస్తున్న మా గ్రామాన్ని పట్టించుకునే నాధుడే లేరు మా గ్రామానికి దేవుడే దిక్క అంటూ గ్రామ సర్పంచ్ పెండ్యాల మహేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ వెంకటేశ్వర్లపల్లి కమలాపూర్ గ్రామంకు ఉన్న రోడ్స్ మా గ్రామ పరిధిలో వాగు నుంచి వెంకటేశ్వర్లపల్లి వరకు వెంకటేశ్వర్లపల్లి నుండి మర్రిపల్లిగూడెం వరకు నిన్న గ్రామ ప్రజల సహకారం తో 6 కిలోమీటర్లు మోరం పోయడం జరిగింది. గత ప్రభుత్వం వాగు నుంచి వెంకటేశ్వర్ల పల్లి వరకు ఎం ఆర్ ఆర్ గ్రాంట్ నుండి ఒక కోటి 50 లక్షల గ్రాంట్ నిధులు మంజూరు చేయగా అట్టి పనులను ప్రస్తుత ఎమ్మెల్యే గత సంవత్సరం పనులు ప్రారంభానికి శంకుస్థాపనలు చేయడం జరిగింది పనులు శంకుస్థాపనలకే పరిమితం అయ్యాయి కానీ ఆనాటి నుండి నేటి వరకు ఎలాంటి పనులు ప్రారంభం కాకపోవడం వలన గ్రామస్తులకు చుట్టు గ్రామస్తులకు చాలా ఇబ్బందులు తలెత్తుతున్నాయని జర పరకాల ఎమ్మెల్యే సారు వెంకటేశ్వర్ల పల్లి గ్రామ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్ని పాలనలు ఒకే మండలంలో ఉండేలా చొరవ తీసుకోవాలని నిర్లక్ష్యంగా పనులు చేపట్టకుండా రోడ్డు పనులు నిలిపివేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని పనులు ప్రారంభమయ్యేలా చొరవ తీసుకోవాలని సర్పంచ్ పెండ్యాల మహేందర్‌రెడ్డి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి వేడుకున్నారు

## కలెక్టర్ ఆదేశాలతో పాఠశాలల్లో బెంచీల ఏర్పాటు



**నల్లబెల్లి, అక్టోబర్ 05 (జనంసాక్షి):** మండలంలోని బొల్లోనిపల్లి పీఎస్, జడ్పీహెచ్ఎస్ శనిగరం పాఠశాలల్లో సోమవారం విద్యార్థులు కూర్చునేందుకు బెంచీలను ఏర్పాటు చేశారు. సెప్టెంబర్ 19న జిల్లా కలెక్టర్ సత్యశారద ఆ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో బెంచీలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే కలెక్టర్ స్పందించి విద్యార్థుల సౌకర్యార్థం బెంచీలను ఏర్పాటు చేయాలని ఆర్డీవో ఉమారాణి,తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎంపీడీవో రమణారెడ్డి, ఎంఈవో అనురాధకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఆమె ఆదేశాల మేరకు సోమవారం రెండు పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన బెంచీలను ఏర్పాటు చేశారు. పాఠశాలల్లో బెంచీల ఏర్పాటు చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. సమస్యను గుర్తించి వెంటనే పరిష్కరించిన కలెక్టర్ సత్యశారదతో పాటు బెంచీల ఏర్పాటుకు చర్యలు తీసుకున్న అధికారులకు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## మల్హర్ మండలానికి రెండు కోట్లపై నిధుల మంజూరు

**మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు**

**మల్హర్, అక్టోబర్ 05( జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 12 కోట్ల 58 లక్షల నిధులను మంథని నియోజకవర్గానికి రాష్ట్ర ఐటీ,శాసనసభ వ్యవహారాల శాఖామంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంజూరు చేయించారు. అందులో మలహర్ రావు మండలానికి మూడు గ్రామాలకు గ్రామ పంచాయతీల కొరకు నూతన బిల్డింగుల నిర్మాణం కొరకు ఇప్పలపల్లి 20 లక్షలు, ఎడ్లపల్లి 20 లక్షలు, నాచారం 20 లక్షలు, నూతన అంగన్వాడి బిల్డింగుల కొరకు తాడిచెర్ల అంగన్వాడి 1,4,5,6.ఒక్కొక్కసెంటర్ కు 12 లక్షలు,ఎడ్లపల్లి సెంటర్ కు 12 లక్షలు వల్లెం కుంట,పివి నగర్ సెంటర్లకు 12 లక్షలు, ఇదివరకే ఎస్ హెచ్ జి బిల్డింగుల కొరకు కోటి 50 లక్షలు నిధులు మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ మండల అధ్యక్షులు జంగిడి శ్రీనివాస్, పిఏ సి ఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, మాజీ ఎంపీపీ మలహలరావు, మాజీ మండలాధ్యక్షుడు బడి తల రాజయ్య ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

## అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం ప్రారంభం



గోవిందరావుపేట **(జనంసాక్షి) :** పస్రా గ్రామం, 2వ వార్డు తెలంగాణ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా పిల్లల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఉదయం బ్రేక్‌ఫాస్ట్ అందించే విధానాన్ని అమలు చేస్తోంది.ఇందులో భాగంగా పస్రా గ్రామంలోని 2వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో సోమవారం నాడు పిల్లలకు ఉదయం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.పస్రా 2 అంగన్వాడీ కేంద్రం టీచర్ తార భాయ్ పిలుపు మేరకు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 2వ వార్డు సభ్యులు జక్కు సదాలక్ష్మి గారు హాజరై చిన్నారులకు బ్రేక్‌ఫాస్ట్ తినిపించారు.ఈ సందర్భంగా జక్కు సదాలక్ష్మి మాట్లాడుతూ, చిన్నారులకు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యకరమైన ఎదుగుదలకు ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు పోషకాహారం, ఆరోగ్య సంరక్షణతో పాటు ప్రాథమిక విద్య అందుతున్నాయని తెలిపారు.పిల్లల ఆరోగ్యం, పోషణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రతి ఒక్కరూ స్వాగతించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, చిన్నారులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి స్పందన కరువు




**నల్లబెల్లి, అక్టోబర్ 05 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఒక్క దరఖాస్తు కూడా రాలేదు. గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి స్పందన లేకపోవడం గమనార్హం. ప్రతి సోమవారం ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అయితే సోమవారం నల్లబెల్లి మండలంలో ఎలాంటి దరఖాస్తులు అందకపోవడంతో అధికారులు కొంతసేపు వేచి చూసి కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణారెడ్డి, తహసిల్దార్ ముప్పుకృష్ణ, ఎంపీఓ రవి, ఏవో రజితతో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## సౌర విద్యుత్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**చిట్యాల, అక్టోబర్ 05( జనం సాక్షి):** మండల కేంద్రంలోని కైలాపూర్ శివారులో ఏర్పాటు చేసిన సౌర విద్యుత్ ప్లాంట్‌ను సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు . ఈ సందర్భంగా ప్లాంట్ పనితీరును పరిశీలించి, విద్యుత్ ఉత్పత్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సౌర విద్యుత్ వినియోగంతో పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యుత్ అవసరాలను తీర్చుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కైలాపూర్ సర్పంచ్ కొడాలి ఓదెలు , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొబ్బెట అనిల్, ప్రజా ప్రతినిధులు , స్థానికులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశా జ్యోతి "కాకా"

**మంచిర్యాల, అక్టోబర్ 5 (జనంసాక్షి) :** కార్మికులు, పేదలు, అణగారిన వర్గాల ఆశా జ్యోతి గడ్డం వెంకటస్వామి (కాకా) అని డి.సి.పి. ఎ.భాస్కర్ అన్నారు. సోమవారం కాకా జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరై గడ్డం వెంకటస్వామి (కాకా) చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన వారసులు గడ్డం వెంకటస్వామి (కాకా) వారసులు రాష్ట్ర మంత్రి గడ్డం వివేకానంద, పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ లు ఆశయాలను కొనసాగిస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంతెన జగన్ మోహన్ రావు తెలిపారు. పట్టణంలోని బైపాస్ రోడ్డు నుండి రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించి మంచిర్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ రావుల ఉప్పలయ్య, మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వేములపల్లి సంజీవ్, డివిజన్ల కార్పొరేటర్లతో కలిసి కాకా వెంకటస్వామి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ సుర్మిల వేణు, మంచిర్యాల కార్పొరేటర్లు, దండేపల్లి నాయకులు చీటి సత్యం రావు, గడ్డం శ్రీనివాస్, ఆకుల రాజేందర్, లక్సెట్టిపేట మున్సిపల్ కౌన్సిలర్లు, పాల్గొన్నారు.





**నివాళులు అర్పించిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం**

1998 సంవత్సరం లో బొగ్గు గని కార్మికుల పదవి విరమణ తరువాత 3 వ బెనిఫిట్ గా కోల్ మైన్స్ పెన్షన్ ఒప్పందం లో కాకా వెంకటస్వామి కీలక పాత్ర పోషించారని సింగరేణి రిటైర్డ్ కార్మికుల సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య కొనియాడారు. సోమవారం నాడు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ముందు ఉన్న కాకా వెంకట స్వామి విగ్రహానికి సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

**తాండూర్, అక్టోబర్ 05(జనం సాక్షి) :** తాండూరు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ పెద్దబోయిన శంకర్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ వైస్ ప్రెసిడెంట్లు శంకర్ గౌడ్, మోమీన్ అలీ, ప్రధాన కార్యదర్శులు నవీన్ పటేల్, కటికల మల్లేష్, సంతోష్, కార్యదర్శులు గాజుల రమేష్, జైన సాంబయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కామని శ్రీనివాస్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి మహేందర్, తాండూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొండగొర్ల అంజి, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పుట్ట శ్రీను పాల్గొన్నారు.

**బెల్లంపల్లి, అక్టోబర్ 5, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండి ప్రభాకర్ ఆధ్వర్యంలో పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయం నుండి ఏఎంసీలోని కాకా వెంకటస్వామి విగ్రహం వరకు బైక్ ర్యాలీ చేపట్టి అనంతరం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి కాక స్మృతులను స్మరించుకుంటూ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాగంశెట్టి సత్యనారాయణ, కౌన్సిలర్లు చింతల వసంత, జంగం కల్పన, మేడి పున్నం చంద్రు, భేతి శ్రావణ్ కుమార్, నిజాముద్దీన్, ఇప్ప కుమారస్వామి, చిప్ప అర్చన, పిసిసి మెంబర్ చిలుముల శంకర్, సీనియర్ నాయకులు మల్లారపు చినరాజశీ, పాల్గొన్నారు.

**కాసిపేట అక్టోబర్ 5( జనం సాక్షి) :** కాసిపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మాజీ కేంద్రమంత్రి కాకా వెంకటస్వామి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ షేక్ సప్దార్ అలీ, సీనియర్ సహాయకులు ఆకుల లక్ష్మీనారాయణ, పి ఆర్ (ఏ ఈ) జగన్ పంచాయతీ కార్యదర్శులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా 'ఇంపాక్ట్' ఏరియా ఇన్‌చార్జ్‌గా కేసరి అంజనేయులు గౌడ్ నియామకం



**రెబ్బెన,అక్టోబర్05(జనం సాక్షి):** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ కార్యక్రమాలను మరింత విస్తృతం చేసి, యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తామని జిల్లా ఏరియా ఇన్‌చార్జి కేసరి అంజనేయులు గౌడ్ అన్నారు. రీజియన్-20 పరిధిలో 2026-27 సంవత్సరానికి తనను జిల్లా ఏరియా ఇన్‌చార్జిగా నియమించినట్లు తెలిపారు. విద్యార్థులు, యువత, మహిళలు, వ్యాపారవేత్తలు, ఉద్యోగులకు వ్యక్తిత్వ వికాసం, వక్తృత్వం, నాయకత్వంపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఉచిత నైపుణ్యాభివృద్ధి, శిక్షకుల శిక్షణ, సామాజిక సేవా కార్యక్రమాలను జిల్లాలోని గ్రామాలకు విస్తరించనున్నట్లు పేర్కొన్నారు. 'ప్రతి ఇంటికొక వక్త.. ప్రతి గ్రామానికొక శిక్షకుడు.. ప్రతి రంగంలో ఒక నాయకుడు' అనే లక్ష్యంతో పనిచేస్తామని తెలిపారు. సంస్థ వ్యవస్థాపకులు డా. గంపా నాగేశ్వరరావు, జాతీయ అధ్యక్షులు ఆర్.వి.ఆర్., జాతీయ ఉపాధ్యక్షులు వజ్జ మహేందర్, రీజియన్-20 అధ్యక్షురాలు స్వాతి కోటగిరి సహకారంతో బాధ్యతలను నిర్వహిస్తానన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

● **జిల్లా ఎస్పీ నితికా పంత్**



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 05 (జనంసాక్షి ):** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటికి చట్టపరమైన పరిష్కారం అందించాలనే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎస్పీ కి నేరుగా వివరించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఎస్పీ సావధానంగా విని, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల ఫిర్యాదులపై నిర్లక్ష్యం లేకుండా, నిర్ణీత సమయంలో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులకు సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతతో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖ అందిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.

## డాక్టరేట్ పొందిన అధ్యాపకునికి సన్మానం

**బెల్లంపల్లి, అక్టోబర్ 5, (జనంసాక్షి) :** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ పాలన శాస్త్రం సబ్జెక్టులో కాంట్రాక్ట్ లెక్చరర్ గా పనిచేస్తున్న గజెల్లి మోహన్ పిహెచ్డి పూర్తిచేసి డాక్టరేట్ పొందిన సందర్భంగా సోమవారం కళాశాలలో ఆయనను ఘనంగా సన్మానించారు. రాజస్థాన్లోని సన్‌రైస్ యూనివర్సిటీలో డాక్టరేట్ అందుకుని సోమవారం కళాశాలకు చేరుకున్న మోహన్ ను ప్రిన్సిపాల్తో పాటు అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు అభినందించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్క అధ్యాపకులు కూడా ఉన్నత విద్యార్హతలు పొందే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## 7న ఆటోల బంద్

● **కనీస ఛార్జీ రూ. 20గా నిర్ణయం**



**తాండూర్, అక్టోబర్ 05(జనం సాక్షి) :** పెరిగిన నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ మరియు స్పేర్ పార్ట్స్ ధరలకు అనుగుణంగా ఆటో ఛార్జీలను పెంచుతున్నట్లు తాండూరు మండల ఆటో కార్మికులు ప్రకటించారు. ఇప్పటికే ఉచిత బస్సు సౌకర్యం వల్ల తీవ్ర ఆర్థిక నష్టాలు ఎదుర్కొంటున్నామని, ఈ నేపథ్యంలో తప్పనిసరి పరిస్థితుల్లో ఛార్జీలు పెంచక తప్పడం లేదని వారు స్పష్టం చేశారు. ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేసేందుకు మరియు పెరిగిన ధరలను అమలు చేయడానికై అక్టోబర్ 7, 2026 (బుధవారం) రోజున తాండూరు మండలంలో ఆటోల బంద్ నిర్వహిస్తున్నట్లు తాండూరు ఆటో యూనియన్ అధ్యక్షుడు మహమ్మద్ హబీబ్ పాషా తెలిపారు. తాండూరులో ఏర్పాటు చేసిన ఆటో కార్మికుల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గత ఆరేళ్ల క్రితం డీజిల్ ధర 54 రూపాయలుగా ఉన్నప్పుడు రేట్లను సవరించామని, ప్రస్తుతం పెరిగిన ధరలతో జీవన గమనం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే తాండూరు మండలంలో ఆటో కనీస ఛార్జీ (మినిమం రేట్) రూ. 20గా, అలాగే బెల్లంపల్లికి రూ. 30గా నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ పెరిగిన కొత్త ధరలు బుధవారం అర్ధరాత్రి నుండి అమల్లోకి వస్తాయని యూనియన్ నాయకులు స్పష్టం చేశారు. తాండూరు మండలంలోని ఆటో కార్మికులు అందరూ బుధవారం నాటి బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నిర్ణయానికి ప్రజలు, ప్రజాప్రతినిధులు, మరియు మంచిర్యాల జిల్లాలోని తోటి ఆటో కార్మికులు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తాండూర్ మండల ఆటో యూనియన్ నాయకులు, వివిధ అడ్డాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మరియు తోటి ఆటో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 30 ఏళ్లుగా విద్యాసేవ.. అభినందనీయం



**రెబ్బెన,అక్టోబర్ 5 (జనం సాక్షి):** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్నామని ఎస్వీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రిన్సిపాల్ దీకొండ సంజీవ్ కుమార్ అన్నారు. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పాఠశాలలో ప్రిన్సిపాల్ సంజీవ్‌కుమార్, కరస్పాండెంట్ విజయ్‌కుమార్‌లను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా విద్యాసేవ కొనసాగిస్తున్నామని తెలిపారు. తమ పాఠశాల నుంచి ఎంతోమంది విద్యార్థులు ఇంజినీర్లు, వైద్యులు, ఉపాధ్యాయులు, పోలీసు విభాగంలో ఉద్యోగులుగా ఎదిగారని చెప్పారు. 2018లో సంజీవని స్వచ్ఛంద సంస్థను స్థాపించి పేద విద్యార్థులకు ఫీజు రాయితీలు అందిస్తూ విద్యను కొనసాగించేందుకు సహకరిస్తున్నామని తెలిపారు. పేద కుటుంబాలకు అవసరమైన సహాయ కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ హిమబిందు, ఉపాధ్యాయులు రాజేశం, శ్రీనివాస్, తిరుపతి, మహేందర్, అరుణ, రూప, మంజు, సురేష్ పాల్గొన్నారు.

# రక్షణ పరికరాలు అందించాలి



**రామకృష్ణాపూర్, అక్టోబర్ 05(జనంసాక్షి):** గనుల్లో పనిచేస్తున్న కార్మికులకు అవసరమైన రక్షణ పరికరాలను వెంటనే అందించాలని ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రటరీ అక్బర్ అలీ డిమాండ్ చేశారు. సోమవారం రామకృష్ణాపూర్ ఏఐటీయూసీ బ్రాంచ్ ఆధ్వర్యంలో వివిధ విభాగాల్లో ధర్నా నిర్వహించి, రామకృష్ణాపూర్ సీహెచ్‌పీ, ఆర్‌కేపీ సివిల్ ఏరియా ఆసుపత్రిలో అధికారులకు మెమోరాండాలు అందజేశారు. ఈ సందర్భంగా అక్బర్ అలీ మాట్లాడుతూ గనుల్లో డ్రిల్ బిట్లు, బూట్లు, హెల్మెట్లు, కీలలు తదితర రక్షణ పరికరాల కొరతతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రక్షణ పరికరాలు లేకుండా కార్మికులతో పనిచేయించి సంస్థకు లాభాలు రావాలని కోరడం సరికాదన్నారు. కార్మికులపై నిందలు వేయకుండా అవసరమైన పరికరాలు, పని సామగ్రి అందించాలని కోరారు. సింగరేణికి ప్రభుత్వం నుంచి రావాల్సిన సుమారు రూ.60 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆ నిధులు అందితే కొత్త గనులు, రక్షణ పరికరాలు, కార్మిక సంక్షేమ కార్యక్రమాలకు నిధుల కొరత ఉండదన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు ఈసారి రూ.20 వేల చొప్పున చెల్లించాలని కోరారు. సంస్థ లాభాల్లో కార్మికులకు 40 శాతం వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఇప్పకాయల లింగయ్య, సీహెచ్‌పీ పిట్ సెక్రటరీ హరి రామకృష్ణ, సివిల్ పిట్ సెక్రటరీ ముకుందరెడ్డి, ఏరియా ఆసుపత్రి పిట్ సెక్రటరీ శ్రీధర్, పిట్ కమిటీ సభ్యులు సీతారామారావు, సిరాజుద్దీన్, విజయ్‌కుమార్, శ్రీధర్, శ్రీనివాస్, నరేంద్రరెడ్డి, కుంభం శ్రీనివాస్, కోటేశ్వరరావు, మల్లమ్మ పాల్గొన్నారు.